epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 56 | 07-05-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00




## టివికెకు తమిళ కాంగ్రెస్ మద్దతు

- ఏఐసీసీ తమిళనాడు ఇన్‌ఛార్జ్ గిరీశ్ చోడంకర్ ప్రకటన
- తిరుచ్చిఒ సీటును వదులుకోబోతున్న విజయ్
- ఆ స్థానంలో త్రిష పోటీ అంటూ సోషల్ మీడియా కూత

వివరాలు 2 లో..



తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు టీవీకే పార్టీకి కాంగ్రెస్ అధికారిక మద్దతు ప్రకటించింది. బేషనరతుగానే ఈ మద్దతును తెలిపింది. విజయ్ కోరకముందే కాంగ్రెస్ నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యంగా ఉంది. ఎక్కడ అన్నడిఎంకెను కలుపుకు ంటారో అన్న భయం కాంగ్రెస్‌లో ఉంది.

## ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం



- 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా
- 95 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యం
- రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ఇప్పటికే 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

**ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ.. రైతులను ఆందోళనకు గురిచేయడంపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు అంశంపై ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తూ, రైతులను అయోమయానికి గురిచేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. తమ ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరిస్తోందని, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.**

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తోంది. ఈ రబీలో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దాదాపు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. ఇందులో భాగంగా 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం 2.63 లక్షల టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, తీవ్రమైన ఎండల (హీట్ వేవ్) నుంచి ధాన్యాన్ని, రైతులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది' అని మంత్రి ఉత్తమ్ అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఏం చేయాలి అనేది కూడా అధికారులకు సూచనలు చేశామని అన్నారు. ప్రతి కొనుగోలు సెంటర్లలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని.. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సివిల్ సప్లై భవన్ లో కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి రోజు వెదర్ అలర్ట్ అన్ని కొనుగోలు సెంటర్లకు అందిస్తున్నామని..తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. అధికా రంలో ఉన్నప్పుడు కంటే కాంగ్రెస్ హయంలో ఎక్కువ మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు.

## సిఇసి నియామకంలో సిజె తొలగింపు కేసు

### విచారణ వాయిదా కుదరదన్న సుప్రీం

న్యూఢిల్లీ,

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ నియామకాల ఎంపిక కమిటీల్లో భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యత్వాన్ని తొలగించిన కేసుపై సుప్రీం కోర్టులో విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ వాయిదా వేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును కోరింది. కాగా ఈ అప్పీల్‌ను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. తాను 'శబరిమలలో మహిళల ప్రవేశం' కేసును పర్యవేక్షిస్తున్నందున ఈ కేసును కొద్ది రోజుల పాటు వాయిదా వేయాలని కేంద్రం తరఫు వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా న్యాయస్థానాన్ని కోరారు. కాగా తుషార్ మెహతా అభ్యర్థనను జస్టిస్ దీపాంకర్ దత్త తిరస్కరిస్తూ..ఈ పిటిషన్‌పై విచారణ అత్యంత ముఖ్యమైనదిగా పేర్కొన్నారు. చాలా రోజుల క్రితమే విచారణ తేదీని ఖరారు చేశామని.. ఇప్పుడు వాయిదా వేయడం కుదరదని స్పష్టం చేశారు. శబరిమల కేసును అసలు విచారించక పోవడమే మంచిదని మంగళవారం 9మంది న్యాయమూర్తుల ధర్మాసనం చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు.

## సిఎం పదవికి హిమంతబిశ్వ శర్మ రాజీనామా

### గవర్నర్‌ను కలిసి రాజీనామా సమర్పణ



అస్సాం ముఖ్యమంత్రి పదవికి హిమంత బిశ్వ శర్మ రాజీనామా చేశారు. రాజీనామా చేశారు.

2

## రాహుల్, రేవంత్‌లపై వ్యాఖ్యలు కెటిఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి



కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు. వరంగల్ వేదికగా కెటిఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిజానికి రైతులను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్ హయాంలో పూర్తి రుణమాఫీ జరగలేదు. నాలుగు విడతలతో రైతులను ఇబ్బందులకు గురిచేశారు.

2

## రైతు డిక్లరేషన్ ..ఓ బోగస్ పత్రం



- రైతులను వంచించిన రేవంత్, రాహుల్
- రైతు భరోసా ఎకరాకు 15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు
- రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైంది
- కరోనా కన్నా డేంజర్ కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్‌కు పిండం పెడితేనే..రైతులకు న్యాయం
- బిఆర్ఎస్ హయాంలో ఠంచనుగా రైతుభరోసా ఇచ్చాం
- రైతు సంగ్రామ సదస్సులో కెటిఆర్ విమర్శలు

2

రైతు డిక్లరేషన్ అనేది ఒక బోగస్ పత్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని సూచించారు.



## విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

- 118 మంది ఎమ్మెల్యే మద్దతు తప్పనిసరి
- మద్దతు ఇచ్చే పార్టీల లేఖలు అవసరమని సూచన
- పూర్తి మెజార్టీ ఉంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం
- గవర్నర్ విశ్వనాథ్‌తో భేటీలో విజయ్‌కు స్పష్టీకరణ
- నేటి ప్రమాణ స్వీకారంపై సందిగ్ధత

2 లో..

## మక్క కొనుగోళ్లు చేపట్టండి

### నిర్మల్ జాతీయ రహదారిపై రైతుల ఆందోళన

నిర్మల్, అక్షరకలం ప్రతినిధి



మొక్కజొన్న, జొన్నల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రైతుల ఆందోళన చేపట్టారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్ పూర్ మండలం గుండంపెల్లి గ్రామ రైతులు నిర్మల్- బైంసా జాతీయ రహదారిపై బైఠాయించారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే కొనుగోలు కేంద్రాలు లేక పంటలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర లేక, అప్పులు చేసి పండిస్తే తీరా దాళారులకు అమ్మాల్సిన దుస్థితి నెలకొందన్నారు. జిల్లా కలెక్టర్ వచ్చి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసే వరకు ఆందోళన విరమించబోమని స్పష్టం చేశారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## తెలంగాణలో నామినేటెడ్ పోస్టులు భర్తీ

### బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్‌గా బస్వరాజు శ్రీనివాస్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రంలో పలు నామినేటెడ్ పోస్టుల భర్తీకి రేవంత్ రెడ్డి సర్కార్ శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో బుధవారం 17 కార్పొరేషన్లకు చైర్మన్లతోపాటు వైస్ చైర్మన్లను నియమించింది. మరికొన్ని కార్పొరేషన్ల చైర్మన్ల భర్తీని ఈ ఏడాది జులైలో చేపడతామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు. బ్రహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్‌గా బస్వరాజు శ్రీనివాస్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బండి రమేశ్ నియమితులయ్యారు. వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్: గట్టు తిమ్మప్ప, యాదవ కార్పొరేషన్ చైర్మన్: రఘునాథ్ యాదవ్, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్: గుంజా రేణుక హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్: దూడెం వెంకట రమణ, లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్: చరణ్ కౌశిక్,తెలుగు అకాడమీ చైర్మన్: ప్రొఫెసర్ వెంకట రమణ, వాషర్ మెన్ - డాక్టర్ అజయ్ కుమార్ గీత కార్మిక - చంద్ర శేఖర్ గౌడ్,పెరిక - గొంగరి వెంకటేశర్లు,మేర - సంగ వెంకట్ రాజం,మున్నూరు కాపు - బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,పద్మశాలి - గూడూరి శ్రీనివాస్,వెలమ - జువ్వాడి నర్సింగ్ రావు ఉన్నారు.

## పోలీస్ అధికారినే ఆటపట్టించిన పోకిరీలు

హైదరాబాద్,

ఆమె ఓ పోలీస్ ఉన్నతాధికారి. ఆకతాయిల ఆగడాలను అరికట్టేందుకు స్వయంగా తానే రంగంలోకి దిగింది. ఆవిడే మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి. ఇటీవలే మల్కాజిగిరి సీపీగా బాధ్యతలు చేపట్టిన ఆమె బుధవారం అర్ధరాత్రి కీలక ఆపరేషన్ చేపట్టి సీపీగా కాకుండా సగటు మహిళగా బస్టాండ్‌లో ఒంటిరిగా నిలబడింది.దీంతో అక్కడ ఉన్నది సీపీ సుమతి అని తెలియక సుమారు 40 మంది పోకిరీలు ఆమె చుట్టూ చేరి రకరకాల ప్రశ్నలతో వేధించారు. ఇందులో ఎక్కువ మంది విద్యార్థులే ఉండటం గమనార్హం. ఈ క్రమంలో సీపీ సాధారణ మహిళలు పడే ఇబ్బందులను తాను ఎదుర్కొన్నారు. ఆ తర్వాత అక్కడికి చేరుకున్న పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్ ఇచ్చారు.

# టివికెకు తమిళ కాంగ్రెస్ మద్దతు

### ఏఐసీసీ తమిళనాడు ఇన్‌ఛార్జ్ గిరీశ్ చోడంకర్ ప్రకటన

### తిరుచ్చిఒ సీటును వదులుకోబోతున్న విజయ్

### ఆ స్థానంలో త్రిష పోటీ అంటూ సోషల్ మీడియా కూత

**చెన్నై, అక్షరకలం ప్రతినిధి**

తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు టీవీకే పార్టీకి కాంగ్రెస్ అధికారిక మద్దతు ప్రకటించింది. బేషరతుగానే ఈ మద్దుతును తెలిపింది. విజయ్ కోరకముందే కాంగ్రెస్ నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యంగా ఉంది. ఎక్కడ అన్నడిఎంకెను కలుపుకుంటారో అన్న భయం కాంగ్రెస్‌లో ఉంది. అందుకే విజయ్ నేతృత్వంలోని టీవీకేకు మద్దతు తెలుపుతూ ఏఐసీసీ తమిళనాడు ఇన్‌ఛార్జ్ గిరీశ్ చోడంకర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. మతతత్వ శక్తులను కూటమిగా దూరంగా ఉంచాలనే ప్రధాన లక్ష్యం తోనే ఈ మద్దతు ఇస్తున్నట్లు గిరీశ్ చోడంకర్ వెల్లడించారు. తమిళనాడులో లౌకిక, అభ్యుదయ, సంక్షేమ ప్రభుత్వాన్ని అందించడమే తమిళనాడు ప్రజల తీర్పు ఉద్దేశమని గిరీశ్ వ్యాఖ్యానించారు. కేవలం ప్రభుత్వ ఏర్పాటుకే కాకుండా భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థలు, లోక్‌సభ, రాజ్యసభ ఎన్నికల్లోనూ టీవీకేతో



కలిసి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. దీంతో తమిళనాడులో కొత్త రాజకీయ సమీకరణాలకు కాంగ్రెస్- టీవీకే పొత్తు తెరలేపినట్లు అయ్యింది. తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మద్దతు అందించాలని భారత జాతీయ కాంగ్రెస్‌ను అధికారికంగా కోరారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో టీవీకేకి తమ పూర్తి మద్దతు అందించాలని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ, కాంగ్రెస్ శాసనసభ పక్షం నిర్ణయించాయి. భారత రాజ్యాంగంపై విశ్వాసం లేని ఏ మతతత్వ శక్తులను కూడా ఈ కూటమిలో చేర్చుకోకుండా టీవీకే దూరంగా ఉంచాలి. ఈ షరతుపైనే మా మద్దతు ఆధారపడి ఉంటుంది. రాబోయే సంవత్సరాల్లోనూ, దశాబ్దాల్లోనూ పెరియార్ సామాజిక న్యాయ ఆదర్శాలకు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ ఆదర్శాలకు దృఢమైన నిబద్ధతతో కట్టుబడి ఉంటాం. తమిళనాడులో పెరుంతలైవార్ కామరాజ్ హయాం నాటి రోజులను తిరిగి తీసుకురావడానికి టీవీకే, తమిళనాడు కాంగ్రెస్ మధ్య ఏర్పడిన ఈ కూటమి కృషి చేస్తుంది' అని ప్రకటనలో కాంగ్రెస్ ప్రస్తావించింది. ఇకపోతే టివికె గురువారం ప్రభుత్వ పగ్గాలు చేపట్టనుంది. ఈ క్రమంలో టాలీవుడ్, కోలీవుడ్‌లో గ్లామర్‌కు ప్రతీకగా నిలిచిన త్రిషా కృష్ణన్ రాజకీయ రంగప్రవేశం చేయబోతుందా? ప్రస్తుతం తమిళ రాజకీయాల్లో ఇదే హాట్ టాపిక్‌గా మారింది. టీవీకే అధినేత విజయ్ తీసుకోబోతున్న నిర్ణయాలు, జరుగుతున్న అంతర్గత చర్చలు ఈ ఊహాగానాలకు మరింత ఊపునిస్తున్నాయి. అద్భుతమైన రాజకీయ అరంగేట్రంతో తిరుచిరాపల్లి(తిరుచ్చి) ఈస్ట్, పెరంబూర్ నియోజకవర్గాల్లో ఘన విజయం సాధించిన విజయ్.. ఇప్పుడు ఒకచోట రాజీనామా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆయన తిరుచ్చి ఈస్ట్ స్థానానికి రాజీనామా చేసి, పెరంబూర్ నియోజకవర్గాన్ని అట్టిపెట్టుకోనున్నట్టు తెలుస్తోంది. ఖాళీఅయ్యే ఆ స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలన్న దానిపై టీవీకేలో చర్చలు జోరందుకున్నాయి. అంతకంటే ముఖ్యంగా సోషల్ మీడియాలో పెద్ద డిబేట్సే నడుస్తున్నాయి. టీవీకే ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో తెలియదు గానీ.. సోషల్ మీడియాలో నెటిజన్లు మాత్రం బైపోల్ టికెట్ త్రిషకే అని కమిట్ అయిపోతున్నారు. సీఎం అవుతానంటూ గతంలో త్రిష కామెంట్స్ చేయడం.. ఇప్పుడు త్రిష రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లుగా చెబుతున్న విజయ్ పార్టీ టీవీకే గెలుపొందడం.. విజయ్ పోటీ చేసిన రెండింటిలో ఒక చోట బైపోల్ వచ్చే అవకాశం ఉండటం.. వెరసి పరిస్థితులన్నీ త్రిష తన కలను నెరవేర్చుకునేందుకు సహకరిస్తున్నాయా? అని నెట్టింట పెద్ద చర్చే నడుస్తోంది. ప్రస్తుతానికి త్రిష తాను కలగన్నట్లుగా సీఎం అయ్యే అవకాశం లేదుగానీ.. విజయ్ తిరుచ్చి స్థానానికి రాజీనామా చేస్తే మాత్రం.. ఆ స్థానాన్ని త్రిషకు ఇస్తారని.. ఆమెను గెలిపించుకుని ప్రభుత్వంలో కీలక పోస్ట్ ఇస్తారనే ప్రచారమైతే జోరుగా సాగుతోంది. మొత్తంగా.. త్రిష నిజంగానే ఎన్నికల బరిలోకి దిగుతుందా? టీవీకే ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తుందా? లేక ఇవన్నీ కేవలం ఊహాగానాలుగానే మిగిలిపోతాయా? అన్నది తేలాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే.

# సీఎం పదవికి హిమంతబిశ్వ శర్మ రాజీనామా

### గవర్నర్‌ను కలిసి రాజీనామా సమర్పణ

**గౌహతి అక్షరకలం ప్రతినిధి**

అస్సాం ముఖ్యమంత్రి పదవికి హిమంత బిశ్వ శర్మ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యకు అందజేశారు. బుధవారం లోక్ భవన్‌కు వెళ్లిన హిమంత బిశ్వశర్మ.. తన కేబినెట్ సహచరులతో కలిసి రాజీనామా చేశారు. దీంతో బీజేపీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఇదే విషయాన్ని తెలియజేస్తూ సీఎం కార్యాలయం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. రాజీనామాను ఆమోదించి, కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించే వరకూ శర్మను తాత్కాలిక ముఖ్యమంత్రిగా కొనసాగాలని గవర్నర్ కోరినట్లు వెల్లడించింది. రాజీనామా అనంతరం లోక్ భవన్ వెలుపల మీడియాతో హిమంత బిశ్వ శర్మ మాట్లాడారు. మే 11 తర్వాత ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రుల ప్రమాణ స్వీకారం జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇది చరిత్రాత్మక విజయం కావడంతో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించినట్లు ఆయన వెల్లడించారు. కేంద్ర పరిశీలకుల సమక్షంలో జరిగే బీజేపీ శాసనసభ పక్ష సమావేశంలో కొత్త సీఎంని ఎంపిక చేస్తారని శర్మ తెలిపారు. కాగా, 126 మంది సభ్యులున్న అస్సాం అసెంబ్లీకి ఏప్రిల్ 9న ఒకే విడతలో ఎన్నికలు జరగగా.. మే 4న ఫలితాలు విడుదల అయ్యాయి. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి 102 స్థానాలను కైవసం చేసుకుంది.

# రాహుల్, రేవంత్‌లపై వ్యాఖ్యలు

# కెటిఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

### మంత్రి సీతక్క డిమాండ్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు. వరంగల్ వేదికగా కెటిఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిజానికి రైతులను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్ హయాంలో పూర్తి రుణమాఫీ జరగలేదు. నాలుగు విడతలతో రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. కానీ, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చింది. కేసీఆర్ పంట బోనస్ హామీ నెరవేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తోంది. రైతు బంధు నిధుల్లో బీఆర్ఎస్ తీవ్ర జాప్యం చేసింది. మా ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేసింది' అని మంత్రి సీతక్క తెలిపారు. ఫామ్ హౌస్ పాలనలో రైతులు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల్లో తిరుగుతున్నాం.. ఫారిన్ టూర్లలో కాదు. సమ్మక్క-సారలమ్మ ఆలయంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేశారు. కమిషన్ల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలి. లేకుంటే అదే ప్రజలు బుద్ధి చెప్తారు' అని సీతక్క వెల్లడించారు.

# రైతు డిక్లరేషన్ ..ఓ బోగస్ పత్రం

### రైతులను వంచించిన రేవంత్, రాహుల్

### రైతు భరోసా ఎకరాకు 15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు

### రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైంది

### కరోనా కన్నా డేంజర్ కాంగ్రెస్ పార్టీ

### కాంగ్రెస్‌కు పిండం పెడితేనే..రైతులకు న్యాయం

### బిఆర్ఎస్ హయాంలో ఠంచనుగా రైతుభరోసా ఇచ్చాం

### రైతు సంగ్రామ సదస్సులో కెటిఆర్ విమర్శలు

**వరంగల్, అక్షరకలం ప్రతినిధి**



రైతు డిక్లరేషన్ అనేది ఒక బోగస్ పత్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. హనుమకొండలో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని సూచించారు. రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందా అని అడిగారు. రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. అన్ని పంటలు బోనస్ ఇచ్చి కొంటామన్నారని గుర్తుచేశారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.14వేలు వస్తుందా అని ప్రశ్నించారు. పంటబీమా పథకం ఎక్కడకు పోయిందని అడిగారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఎప్పుడిస్తారన్నారు. దుక్కిదున్నే రైతులను దారుణంగా వంచించారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌ది మెగా రైతు మేళా కాదు.. దగా రైతు మేళా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అని సెటైర్ వేశారు. చెడ్డీ గ్యాంగ్ కంటే డేంజర్ కాంగ్రెస్ నాయకులు అని విమర్శించారు. డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో క్రమం తప్పకుండా రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే సమయంలో రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని 12 రాష్ట్రాలు కాపీ కొట్టాయని తెలిపారు. గతంలో రైతులు పెట్టుబడి కోసం అప్పుల పాలయ్యే వారని గుర్తుచేశారు. రైతులకు 11 విడతలుగా రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక రైతుబంధు సమయానికి ఇవ్వడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ముందు ఓట్ల కోసం ఒక్కసారే రైతు భరోసా ఇచ్చారని అన్నారు.డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని కేటీఆర్ అన్నారు. రైతన్నలు కాళ్లు పట్టుడు బంద్ చేసి.. కాంగ్రెస్ వాళ్ల కాలర్ పట్టాలని సూచించారు. దండం పెట్టడం కాదు.. కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టండి.. అట్లయితేనే రైతులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తారని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. మక్కలు కొనకపోతే నీ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుందని వార్నింగ్ ఇచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ నేతలకు రైతన్నల ప్రతాపం చూపించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యూవల్ సీఎం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఒక్క ఊరిలోనైనా సంపూర్ణంగా చేసిందని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ సవాల్‌ను రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు స్వీకరిస్తారో చెప్పాలని అన్నారు. సమ్మక్క - సారలమ్మ జాతరలో రూ.70 కోట్ల విషయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను దండుపాళ్యం బ్యాచ్‌లా రేవంత్‌రెడ్డి అండ్ కో దోచుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఇన్నాళ్లూ చేసినవి తప్పుడు ఆరోపణలని తేలిపోయిందని.. ఇకపై ఆరోపణలు చేస్తే తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. మేడిగడ్డను కాంగ్రెస్ నేతలు బాంబులు పెట్టి పేల్చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల కొనుగోలు తెలుసు... ధాన్యం కొనుగోలు తెలియదని ఎద్దేవా చేశారు. బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. యూరియా బస్తాలు ఇచ్చేది తెలియదని కేటీఆర్ విమర్శించారు. కేంద్రంలో బడేభాయ్ చెప్పినట్లుగా.. రాష్ట్రంలో చోటేభాయ్ ఆడుతున్నారని సెటైర్లు గుప్పించారు. రాహుల్‌గాంధీ గతంలో వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ పేరుతో సభ పెట్టారని ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాడు మాట్లాడిన స్పీచ్ సభలో ప్రదర్శించామని.. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో 34హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇక్కడ రైతు సదస్సు పెడితే అక్కడ మైగా రైతు మేళా పెట్టారని ఎద్దేవా చేశారు. అన్నదాతలందరికీ రైతు బీమాను ఇవ్వని దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు.

# విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

### 118 మంది ఎమ్మెల్యే మద్దతు తప్పనిసరి

### మద్దతు ఇచ్చే పార్టీల లేఖలు అవసరమని సూచన

### పూర్తి మెజార్టీ ఉంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం

### గవర్నర్ విశ్వనాథ్‌తో భేటీలో విజయ్‌కు స్పష్టీకరణ

### నేటి ప్రమాణ స్వీకారంపై సందిగ్ధత

**చెన్నై అక్షరకలం ప్రతినిధి**

టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేకపోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది. మద్దతు ఎమ్మెల్యేలు లేదా పార్టీల జాబితా సమర్పించాలని, అప్పుడే ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానం పలుకుతామని స్పష్టం చేసినట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, పలు పార్టీలుకూడా తమతో చేతులు కలుపనున్నాయని గవర్నర్‌కు విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకుంటానని విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. అయితే విజయ్ వివరణతో గవర్నర్ సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరం కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి టీవీకే వద్ద ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. విజయ్ రెండు సీట్లలో గెలవడంతో ఒక సీటును వదులుకోవడం అనివార్యం. దీంతో టీవీకే చేతిలో 107 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నట్టయింది. కాంగ్రెస్ బలం కూడా కలిపితే టీవీకే బల నిరూపణకు మరో 6 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఐడీఎంకే 47 సీట్లలో గెలవగా, అందులోని ఒకవర్గం టీవీకే వైపు మొగ్గుచూపుతోంది. పీఎంకే-4, ఐయూఎంఎల్-2, సీపీఐ-2, సీపీఎం-2, డీఎండీకే, ఐఎంఎంకే చెరో సీటు కలిగి ఉన్నాయి. టీవీకేకు చిన్న పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశాలు బలంగానే ఉన్నాయి. అయితే అధికారికంగా మద్దతు ఇస్తేనే సంఖ్యాబలాన్ని విజయ్ చూపించుకునే అవకాశం ఉంటుంది. టీవీకే అధినేత విజయ్ తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్గేకర్‌ను బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా, తమిళనాడు కొత్త ముఖ్యమంత్రిగా ఈనెల 7వ తేదీన విజయ్ ప్రమాణస్వీకారం చేయడానికి ఏర్పాట్లు కూడా చేసుకున్నారు.. మంచి ముహూర్తం కావడంతో ఉదయం 10 గంటల నుంచి 11.15 గంటల మధ్య విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 5,000 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి చేసి ఉదయం గురువారం 6 గంటల కల్లా సిద్ధం చేయనున్నట్టు టీవికె వర్గాలు చెబుతున్నారు. ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం కావడంతో స్టేడియం వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# రైతుల కన్నీళ్లలో రేవంత్ కొట్టుకు పోవడం ఖాయం

### వరంగల్ రైతు సంగ్రామ సభలో సత్యవతి రాథోడ్

**వరంగల్, అక్షరకలం ప్రతినిధి**

కేసీఆర్ పాలన రైతాంగానికి స్వర్ణయుగమని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. రైతుబిడ్డగా వ్యవసాయాన్ని పండుగ చేసే విధంగా కేసీఆర్ పాలన కొనసాగిందని అన్నారు. రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు రాబందు పాలన అని విమర్శించారు. రైతు కన్నీళ్లలో రేవంత్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని స్పష్టం చేశారు. హనుమకొండలో బీఆర్ఎస్ చేపట్టిన రైతు సంగ్రామ సభలో సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతు బాగుండాలంటే మళ్లీ కేసీఆర్ పాలన రావాలని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయం ఆగమైందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. రెండున్నరేళ్లలో వెయ్యి మంది రైతులు చనిపోయారని తెలిపారు. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యలే అని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదిన గడ్డ వరంగల్ అని తెలిపారు. బీఆర్ఎస్ సభ పెడతామంటే కాంగ్రెస్ ప్రభుత్వం వణికిపోతుందని అన్నారు. కేసీఆర్ జగిత్యాలలో మీటింగ్ పెడితే అదే సమయానికి రేవంత్ రెడ్డి మీటింగ్ పెట్టారని తెలిపారు.

# సీఎం పర్యటనలతో ట్రాఫిక్ చిక్కులు

### జనాలను ఇబ్బంది పెట్టొద్దన్న సీఎం

### డిజిపి సివి ఆనంద్‌కు ఆదేశాలు జారీ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తన కాన్వాయ్ కారణంగా సామాన్యులకు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీ సీవీ ఆనంద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. తన పర్యటనల సమయంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీని సీఎం ఆదేశించారు. ప్రజలను గంటల తరబడి రోడ్లపై నిలిపివేయొద్దని డీజీపీకి సూచించారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా ఎయిర్‌పోర్టు వద్ద ట్రాఫిక్ జామ్‌పై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాన్వాయ్ కోసం ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎదురుగా వచ్చే వాహనాలను కూడా ఆపి ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. సీఎం ఆదేశాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ కమిషనర్లతో డీజీపీ సీవీ ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యలపై క్షేత్రస్థాయి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్



క్రమబద్ధీకరణ కోసం త్వరలో 'ట్రాఫిక్ బ్యూరో' ఏర్పాటు చేస్తున్నట్లు డీజీపీ ప్రకటించారు. కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్ పూర్తిగా ఆపకుండా సింగిల్ లైన్‌లో వాహనాలు పంపే ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించారు. రద్దీ సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలు ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు డీజీపీ సూచించారు. ఎయిర్‌పోర్టు పరిసరాల్లో అప్రమత్తంగా ఉండాలని డీజీపీ ఆదేశించారు. వర్షాకాలం ముందు.. నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బందిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని.. ఔటర్ రింగ్ రోడ్డుపై అక్రమ పార్కింగ్ నివారణపై దృష్టి సారించాలన్నారు. ఐఎస్‌డబ్ల్యూ, సీఎస్‌డబ్ల్యూ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతల విభాగం కూడా ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం అవ్వాలని అధికారులకు డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు.

# రైతులను ముంచి..ఇప్పుడు మొసలి కన్నీరు

### కెసిఆర్ హయాంలో 7వేలమంది రైతుల మరణం

### కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎమ్మెల్యే నాయిని

**హనుమకొండ,**

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ఖండించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ వ్యాఖ్యలు 'దయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉన్నాయని ఎద్దేవా చేశారు. బుధవారం జరిగిన బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సుపై నాయిని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఒక నకిలీ విత్తనాలు అమ్మే ముఠా అని, వారి హయాంలో 7 వేల మంది రైతులు మరణించారని ఆయన గుర్తుచేశారు. రైతులపై ఎఫ్ఐఆర్ చేయించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, రైతులను నట్టేట ముంచిన చరిత్ర వారిదని ధ్వజమెత్తారు. ధరణి పోర్టల్‌ను అడ్డంపెట్టుకుని రాష్ట్ర సంపదను దోచుకున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ మాట్లాడుతూ' స్క్రిప్ట్ రాసిస్తే చదవడం కాదు, దమ్ముంటే ఆధారాలతో మాట్లాడాలి. రాహుల్ గాంధీని విమర్శించే స్థాయా నీది?. ఒకప్పుడు మీ కుటుంబం సోనియా గాంధీ చుట్టూ తిరిగారు. కేటీఆర్ వెంట ఉన్న వాళ్లంతా దోపిడీదారులే.. నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి హనుమకొండ చౌరస్తాకు వస్తావా? రైతులను నట్టేట ముంచింది బీఆర్ఎస్. నా ప్రశ్నలకు కాదు, ముందు నీ చెల్లెలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వు' అని అన్నారు.

## జన సమితిలో పలువురు చేరిక

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ అధినేత కోదండరాం:





హైదరాబాద్ : మే6,( అక్షర కలం న్యూస్ ):

తెలంగాణ జన సమితి పార్టీలో హైదరాబాద్ వివిధ ప్రాంతాలకు చెందిన పలువుర నేతలు చేరారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు , శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. ప్రజా సేవకు పదవులే గీటు రాయి కాదని , ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలతో కలిసి ఉంటే వారే నాయకులవుతారని, ప్రజాప్రతినిధులు అవుతారని అభిప్రాయపడ్డారు. గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన స మితి కోశాధికారి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాదు పాతబస్తీకి చెందిన సదానందం, నాంపల్లి నియోజకవర్గానికి చెందిన కన్నయ్య ,శ్రీనివాస్, రాజ్ కుమార్, దుర్గేష్, రవీందర్, అంబర్పేట నియోజకవర్గం చెందిన మల్లేష్, రాజేంద్రనగర్ నియోజకవర్గం చెందిన జైపాల్ జైపాల్ , మోహన్లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నగర్ కమిటీ అధ్యక్షుడు ఎం నరసయ్య ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ బీసీసీఎల్ అధ్యక్షుడు జశ్వంత్ కుమార్, నగర ఉపాధ్యక్షులు లక్ష్మణ్, జైపాల్ రెడ్డి , నాయకులు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# పేదల ముంగిటకే 'ప్రజాపాలన'

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- మే నెలాఖరుకు రెండో విడత మంజూరు
- 35 రోజుల్లోనే సాదా బైనామా సమస్యల పరిష్కారం
- రైతులకు రుణమాఫీ, మద్దతు ధరతో కొండంత అండ
- గువ్వలగూడెం ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి









అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

నేలకొండపల్లి : "రాష్ట్రంలో పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలు లేకుండా, పాలనను నేరుగా వారి గడప వద్దకే తీసుకువచ్చాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో నిర్వహించిన 'ప్రజాపాలన - ప్రజాదర్బార్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీ రఘురాంరెడ్డి, కలెక్టర్ దివాకరతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

**- రైతు పక్షపాతి మన ప్రభుత్వం...**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొందని విమర్శించారు. "నాడు వరి వేస్తే ఉరి అన్న పరిస్థితి ఉండేది. కానీ నేడు ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నాం. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం" అని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.21 వేల కోట్ల రుణమాఫీతో 25 లక్షల మంది రైతులకు విముక్తి కల్పించామని, రైతు భరోసా కింద ఎకరానికి రూ.12 వేల సాయం అందిస్తున్నామని వివరించారు.

**- సొంతింటి కల సాకారం...**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు లేని నిరుపేదలకు గృహ కల్పన చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పునరుద్ఘాటించారు. "ఇప్పటికే పెద్ద ఎత్తున ఇళ్లు మంజూరు చేశాం. మే నెలాఖరు నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం" అని ప్రకటించారు. భూ సమస్యలను 'భూ భారతి' ద్వారా ప్రక్షాళన చేస్తున్నామని, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను రాబోయే 35 రోజుల్లో ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**- మహిళా సాధికారతే లక్ష్యం...**

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రి తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా వంటి పథకాలు పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. ప్రజాదర్బార్‌లో అందిన ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తును గరిష్టంగా మూడు నెలల వ్యవధిలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో గాలివాన బీభత్సం

### విద్యుత్ పునరుద్ధరణకు గ్రామస్థుల డిమాండ్

సిద్దిపేట,

గాలి వాన బీభత్సం సృష్టించడంతో జన జనజీవనం అతల కుతలమైంది. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి గాలి వాన బీభత్సం సృష్టించడంతో చేతికి వచ్చిన వరి పంట నేల వాలింది. విద్యుత్ స్తంభాలు గాలివానకు కుప్పకూలాయి. రాత్రి నుంచి ఇప్పటివరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. భారీ గాలివాన రావడంతో కొత్తపల్లి,టేంకంపేట, రాంసాగర్ గ్రామాలకు వెళ్లే రహదారిపై భారీ వృక్షాలు రోడ్డుకు అడ్డంగా పడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. 11కేవి విద్యుత్తు స్తంభాలు గాలివానకు కిందపడి పోవడంతో పెను ప్రమాదం తప్పింది. మండల కేంద్రంలో గాలివానకు రేకుల షెడ్లు ఎగిరి రోడ్డుపై పడ్డాయి. వందల ఎకరాల్లో వరి పంట చేతికి వచ్చిన సమయంలో నేలరాడంతో రైతులకు నష్టం జరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ అధికారులు గ్రామాల్లో తిరుగుతూ విద్యుత్ పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకుంటున్నారు. కొత్తపల్లి సర్పంచ్ శ్యామల ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో రోడ్డుపై ఉన్న భారీ వృక్షాలను తొలగించి రాకపోకలను సరి చేశారు. పలు గ్రామాల్లో గాలివాన బీభత్సం సృష్టించడంతో మండల వ్యాప్తంగా పంటలకు నష్టం వాటిల్లింది. విద్యుత్ సరఫరా లేకపోవడంతో మండల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రైతులు ధైర్యం కోల్పోవద్దు..

### ఆత్మహత్యలకు అస్సలు పాల్పడవద్దు

### కాంగ్రెస్ పాలనలో వేయిమంది రైతులు మృతి

### వారందరికీ పదిలక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

వరంగల్,

రైతులు కాంగ్రెస్ నయవంచనకు బలికావద్దని.. గుండె ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలు చేసుకోవద్దని రైతు సోదరులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని తెలిపారు. రెండేళ్లలో రాబంధు రాజ్యం పోయి.. రైతుబంధు కేసీఆర్ రాజ్యం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రైతు సంగ్రామ సదస్సులో రైతుల పక్షాన నాలుగు తీర్మానాలు చేస్తున్నామని ప్రకటించారు. కాంగ్రెస్ రాబంధు పాలనలో వెయ్యి మందికిపైగా రైతులు చనిపోయారని.. రోడ్డున పడ్డ ఒక్కో రైతు కుటుంబానికి రూ.10లక్షల పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. రైతు సంగ్రామ సదస్సులో చేసిన తీర్మానాలను కాంగ్రెస్ ప్రభుత్వానికి పంపిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. వరంగల్ వచ్చి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టుపెట్టి రుణమాఫీ చేస్తానని అన్నాడని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఏ ఊరికైనా వెళ్లి అడుగుదాం.. ఒక్క ఊరిలోనైనా రైతులందరికీ రుణమాఫీ జరిగిందంటే రాజీనామా చేస్తానని సవాలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీ చారానా.. టోపీ బారానా అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రుణమాఫీ పూర్తికాక రైతులు పురుగుల మందు తాగారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అన్నీ దందాలు, కమిషన్లు, కొట్లాటలే అని విమర్శించారు. రేవంత్ రెడ్డి 69సార్లు ఢిల్లీకి వెళ్లాడని.. కానీ 69 పైసలు కూడా తేలేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి వెళ్లి రేవంత్ రెడ్డి కప్పం కడుతున్నాడని తెలిపారు. రాష్ట్రంలో రాహుల్ బంధు నడుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, ప్రజల గురించి పట్టించుకునే వాళ్లే లేరని అన్నారు. రైతులకు ఇవ్వడానికి పైసలు లేవు.. కానీ రాహుల్ గాంధీకి మాత్రం మూటలు పంపిస్తున్నాడని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులను నంబర్‌వన్ స్థానంలో నిలిపారని కేటీఆర్ గుర్తుచేశారు. ఆగమైన తెలంగాణను బాగుచేసింది బీఆర్ఎస్ అని తెలిపారు. రైతు ప్రగతికి కేసీఆర్ అద్భుతమైన పథకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. కేసీఆర్ కంటే రైతును బాగా చూసుకున్న నాయకుడు దేశంలోనే లేడని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో రైతు ప్రగతికి విప్లవం సృష్టించామని అన్నారు. పదేళ్లలో రైతులకు రూ.5లక్షల కోట్లు ఖర్చుపెట్టిన నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. కేసీఆర్ హయాంలో సాగు పెరిగి వరంగల్‌లో భూముల రేట్లు పెరిగాయని అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు పడిపోయాయని అన్నారు. ధాన్యం కొనుగోలు కోసం వానల్లో, ఎండల్లో రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్సెట్టిపేట కొనుగోలు కేంద్రంలో గోడ కూలి నలుగురు రైతులు చనిపోయారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనుకటి రోజులు వస్తున్నాయని వాపోయారు.

# ఉపరితల ద్రోణితో పిడుగులతో కూడిన వర్షాలు


## తెలుగు రాష్ట్రాలకు వర్ష హెచ్చరిక



విశాఖపట్టణం,

తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణశాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాబోయే మూడు రోజుల పాటు పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. ఈ పరిస్థితుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముందని అంచనా వేశారు. అదేవిధంగా తిరుపతి, చిత్తూరు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. పిడుగుపాటు ప్రమాదం ఉన్నందున ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద ఆశ్రయం తీసుకోకూడదని ప్రజలకు సూచించారు. క సోమవారం ప్రకాశం, పార్వతీపురం మన్యం, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురిశాయి. కొన్ని ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచి, పిడుగులు పడినట్లు సమాచారం. రాష్ట్రంలో ఒకవైపు వర్షాలు కురుస్తుండగా, మరోవైపు వేడి కూడా కొనసాగుతోంది. కృష్ణా జిల్లాలో 43.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదవగా, అనేక మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలో కూడా అకాల వర్షాలు కొనసాగుతున్నాయి. సోమవారం పలు జిల్లాల్లో వడగళ్ల వాన కురిసి నష్టం కలిగించింది. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముండడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇటీవల ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల జిల్లాల్లో గణనీయమైన వర్షపాతం నమోదైంది. కొన్నిచోట్ల 2 నుంచి 7 సెంటీమీటర్ల వరకు వర్షం పడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ అకాల వర్షాల కారణంగా పంటలకు నష్టం కలగొచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిస్థితిని గమనిస్తూ రైతులకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది.





అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ప్రజల ఆకాంక్షలను బిజెపి గౌరవించాలి !

**దేశంలో అత్యధిక రాష్ట్రాలు ఇప్పడు బిజెపి ఖాతాలో పడ్డాయి. మోడీ నామజపంతో పొంగిపోకుండా ప్రజలకు మార్పును చూపాలి. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలకు పరిష్కారం దక్కాలి. విద్య,వైద్యం,ఉపాధి రంగాలకు పెద్దపీట వేయాలి. బిజెపి రావడం వల్లనే ఈ సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రజలు చర్చించాలి. అప్పడే మార్పు సాధ్యం అవుతుంది. ఇకపోతే మిగతా రాష్ట్రాల్లో ఎలా ఉన్నా..బెంగాల్లో సరిహద్దులకు కంచె వేస్తామన్న బిజెపి హామీ నెరవేర్చాలి. ఇందుకు తక్షణం నడుం బిగించాలి. అలాగే చొరబాటుదారులను గుర్తించి నిర్దాక్షిణ్యంగా ఏరి పారేయాలి. ఎందుకంటే చొరబాటుదారులు స్థానిక ప్రజలను మించి, పెత్తనం సాగిస్తున్నారు. ఊరూరా జల్లెడ పట్టి వారిని గుర్తించాలి. రోహింగ్యాల విషయంలో ఎలాంటి క్షమాగుణం అవసరం లేదు. భారతదేశం ధర్మసత్రం కాదన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే ఇందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి. బెంగాల్‌తో పాటు అసోం, ఈశాన్య రాష్ట్రాలను జల్లెడపడితే తప్ప స్థానికంగా గొడవులు సద్దుమణగవు. ఒక్కొకక్కరిని గుర్తించి, వారి ఆధార్, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు వంటివన్నీ లాగేసుకుని సరిహద్దు దాటించాలి. అలాగే సరిహద్దు కంచెపైనా నిర్ణయం తీసుకోవాలి.**

ఇవే సమస్యలపై బిజెపి పోరాడింది కనుక ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రథమ కర్తవ్యం ఇదే కావాలి. యావద్భారతంలో ఆసక్తి రేకెత్తించిన ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే ప్రజలు మార్పును కోరుకున్నారు. బెంగాల్లో మమతా బెనర్జీ 15 ఏళ్ల రాక్షస పాలనను ప్రజలు తమ ఓటుహక్కుతో తిరస్కరించారు. ఇకపోతే తమిళనాటు విజయ్ గెలవడం ఓ సంచలనమే. ఆయన హామీలు గుప్పించారు. తెలుగు రాష్ట్రాల్లో లాగా బంగారం, మహిళలకు నెలనెలా పెన్షన్ లాంటి చెల్లింపులు తదితర హామీలు గుప్పించారు. ద్రవిడ పార్టీల ఆధిక్యాన్ని సవాలు చేస్తూ.. తమిళనాట సినీ హీరో విజయ్ అరంగేట్రంలోనే అదరగొట్టడంలో హామీల బుట్ట కూడా ఉంది. సినీ ఛరిష్మాకు తోడు, హామీలు కూడా కలసి వచ్చాయి. కనుక గత పాలకుల వైఫల్యాలను ముందు పెట్టుకుని విజయ్ నడుచుకుంటేనే నిలదొక్కు కోగలరు. కేరళలో యూడీఎఫ్ మళ్లీ పీఠమెక్కడంతో.. కామ్రేడ్లకు ఇక దేశంలో ఎక్కడా స్థానం లేకుండా పోయింది. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు బెంగాల్, త్రిపుర, కేరళలో అవకాశాలు లేనట్లుగానే భావించారు. ఇది వారి స్వయంకృతమనే చెప్పలి. నేలవిడిచి సాము చేయడం కమ్యూనిస్టులకు అలవాటు. కేరళలో కూడా అదే జరిగింది. పదేళ్ల పినరయ్ విజయన్ అధికారంలో కేరళలో గణనీయమైన మార్పులు గోచరించ లేదు. అస్సాంలో కమలం ముచ్చటగా మూడోసారి జయభేరి మోగించారు. పుదుచ్చేరిలో మళ్లీ సామాన్యుడికే పీఠం దక్కింది. అస్సాం, పుదుచ్చేరి తప్పిస్తే... అంతటా ఓటర్లు మార్పునే కోరుకున్నారు. భారత ప్రజాస్వామ్యంపై నమ్మకం కల్పించిన రోజిది. మన రాజ్యాంగం, రాజ్యాంగ సంస్థలు విజయం సాధించాయి. అని ప్రధాని మోడీ ప్రకటించుకున్నారు. ఒక్కో రాష్ట్రం బిజెపి ఖాతాలో పడుతున్న వేళ ప్రజలకు మేలైన పాలన దిశగా బిజెపి కృషి చేయాలి. లేకుంటే ఈ ఆనందం ఆవిరి కావడానికి కూడా సమయం పట్టదు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు కమలం వికసించిందన్న ప్రధాని మోదీ, ప్రజల ఆకాంక్షలను కూడా పట్టించుకోవాలి. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిపై కమలనాథులు దృష్టి సారించాలి. ఇద్దరు ముఖ్యమంత్రులు స్టాలిన్, మమతా బెనర్జీ తాము పోటీ చేసిన స్థానాల్లో ఘోర పరాజయం పాలయ్యారు. ఆయా రాష్ట్రాల్లో పలువురు మంత్రులు మట్టికరిచారు. భవానీపుర్‌లో పోటీ చేసిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన ప్రత్యర్థి, ప్రతిపక్ష భాజపా నేత సువేందు అధికారి చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. ఆమెతోపాటు దాదాపు 20 మంది మంత్రులు ఓడిపోయారు. సువేందు అధికారి రెండు చోట్లా విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో మమతా బెనర్జీ తీవ్ర అసహనానికి గురయ్యారు. చివరి వరకూ వేచి ఉండాలని, విజయం తమదేనని మధ్యాహ్నం సమయంలో వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం, భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే సాయంత్రానికి తృణమూల్ పరాజయం పరిపూర్ణమైంది. రాజకీయాల్లో కక్షలు కార్పణ్యాలు తగవు. ప్రజలను ప్రజలుగా చూడలేని వారు అధికారానికి అనర్హులు. బెంగాల్లో ప్రజలకు గత పదిహేనేళ్లుగా స్వేచ్ఛ లేకుండా పోయింది. బెంగాల్ విజయంతో భాజపా స్వతంత్రంగా పాలించే రాష్ట్రాల సంఖ్య 15కు




చేరనున్నాయి. అదనంగా బిహార్‌లో జేడీయూ, ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, నాగాలాండ్‌లో నాగా పీపుల్స్ ఫ్రంట్, మేఘాలయ లో నేషనల్ పీపుల్స్ పార్టీ తదితరాలతో కలిపి భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య 21కి చేరుతోంది. దాదాపు 75శాతం రాష్ట్రాలు బిజెపి గుప్పిట ఉన్నట్లే. కనుక పాలనలో మార్పు కనిపించాలి. ప్రజలకు బిజెపి పట్ల అనురాగం పెరగాలి. ఇజెపికి ఓటేసినందుకు ప్రజలు ఆనందపడాలి. అందుకు అనుగుణంగా పాలనా పరమైన మార్పులు రావాలి. రాజకీయ పందురాలకు, ఉచిత పథకాలకు దూరంగా ఉండాలి. పన్నుల రూపంలో వచ్చే డబ్బులను అభివృద్ధికే వినియోగించాలి. అప్పుడే బిజెపిని మరోమారు ప్రజలు నమ్ముతారు. అందుకు కఠినమైన నిర్ణయాలకు కూడా వెనకాడరాదు.

# రోడ్డు భద్రత "అందరి" బాధ్యత

## నిర్లక్ష్యం వీడండి.. ప్రాణాలు కాపాడండి

### ఎస్పీ శరత్ చంద్ర పవర్

### లారీ అసోసియేషన్లతో కీలక సమావేశం

### భారీ వాహనాలపై ఆంక్షలు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**







జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ గట్టి కార్యాచరణను ప్రకటించింది. జిల్లా పోలీస్ కార్యాలయంలో లారీ అసోసియేషన్ ప్రతినిధులు, ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యాలు, డ్రైవర్లతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ డ్రైవర్లకు దిశానిర్దేశం చేస్తూ, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ప్రమాదాలకు ప్రధాన కారణాలు...**

ఇటీవల జరుగుతున్న ప్రమాదాల్లో అధిక శాతం నిర్లక్ష్యపు డ్రైవింగ్, అతి వేగం, అలసట, మద్యపానం వల్లనే జరుగుతున్నాయని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వాహనాల ప్రమాదాల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని, కావున డ్రైవర్లు మరింత బాధ్యతాయుతంగా ఉండాలని స్పష్టం చేశారు.

**డిఫెన్సివ్ డ్రైవింగ్" అలవరుచుకోండి..**

ప్రతి డ్రైవర్ డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలని సూచించారు. అంటే కేవలం మనం జాగ్రత్తగా ఉండటమే కాకుండా, ఎదుటి వాహనదారులు చేసే పొరపాట్లను ముందుగానే ఊహించి అప్రమత్తమవ్వడం. ఇది భారీ వాహన చోదకులకు అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు.

ట్రాఫిక్ నియమాలు..

లైన్ డిసిప్లిన్... నిర్దేశిత వేగ పరిమితిని మించకూడదు, క్రమశిక్షణతో కూడిన లైన్ డ్రైవింగ్ పాటించాలి. ఓవర్‌టేకింగ్.. ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయడం నిషిద్ధం. వాహన తనిఖీ.. ప్రయాణానికి ముందే బ్రేకులు, టైర్లు, లైట్లు సరిచూసుకోవాలి. ప్రతి రెండు గంటలకు ఒకసారి డ్రైవర్లు విశ్రాంతి తీసుకోవాలి.

**అత్యవసర సమయాల్లో అప్రమత్తత...**

టెక్నికల్ సమస్యల వల్ల వాహనం రోడ్డుపై ఆగితే, ఇతర వాహనదారులకు తెలిసేలా ట్రాఫిక్ కోన్స్, రిఫ్లెక్టర్ స్టిక్కర్లు తప్పనిసరిగా వాడాలి. జాతీయ రహదారిపై ఏదైనా ఇబ్బంది తలెత్తితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1033 కు సమాచారం అందించాలి.

**నో ఎంట్రీ, కఠిన నిబంధనలు...**

పట్టణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు భారీ వాహనాల రాకపోకలపై ఎస్పీ ఆంక్షలు విధించారు. ఉదయం 8 నుండి 12 వరకుసాయంత్రం 4 నుండి 8 వరకు భారీ వాహనాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ సమయాల్లో వాహనాలు నడిపితే లేదా అనధికారిక పార్కింగ్ చేస్తే లైసెన్సుల రద్దు, వాహనాల సీజ్ వంటి చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ప్రాణాలు కాపాడితే "రహవీర్" పురస్కారం..**

రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడే వారికి "రహవీర్ పథకం" కింద నగదు ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు ఎస్పీ ప్రకటించారు. మొదటిసారి రూ. 25,000, రెండోసారి రూ. 50,000, మూడోసారి రూ. 1,00,000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్బీ సీఐ ఆదిరెడ్డి, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, మిర్యాలగూడ లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ చాంద్ పాషా, సెక్రటరీ రవీందర్ రావు మరియు ఇతర పోలీస్ అధికారులు, భారీ సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

# సీ ఎస్ ఆర్ ఫండ్స్ తో వికలాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ

### -భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,

### తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**




రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే దివ్యాంగురాలు రజనీకి ఉద్యోగం కల్పించే ఫైల్ పై తొలి సంతకం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే నని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్, అలింకో ఆయిల్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) ఫండ్స్ ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగులకు సహాయ ఉపకరణాలను దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ తో కలిసి భువనగిరి జిల్లా కేంద్రంలోని రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్లో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్స్, ఉన్నత విద్యలో ఐదు శాతం రిజర్వేషన్, ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం, రాజీవ్ యువ వికాసంలో ఐదు శాతం రిజర్వేషన్ లను దివ్యాంగులకు సంక్షేమం ఆత్మగౌరవ ప్రతీక రేవంతన్న కల్పించారని వారు పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇద్దరు దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే కళ్యాణ లక్ష్మితో పాటు అదనంగా వివాహ ప్రోత్సాహక బహుమతి కింద రెండు లక్షల రూపాయలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని పేర్కొన్నారు. ప్రస్తుతం 40 శాతం వైకల్యం ఉన్నవారికి కూడా స్కూటీలతో పాటు ఉపకరణాలు, వాహనాలు అందిస్తున్నామని వారు తెలిపారు. దివ్యాంగుల ప్రతిభను ప్రోత్సహించడంలో భాగంగా, వరంగల్ కు చెందిన పారా అథ్లెట్ జివాంజి దీప్తి ఒలంపిక్స్ లో పథకం సాధించిన సందర్భంగా ఒక కోటి రూపాయల నగదు బహుమతితో పాటు, ఉద్యోగం, 500 గజాల ఇంటి స్థలం కూడా ఇచ్చిన గొప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఐదు సంవత్సరాల లోపు దివ్యాంగ చిన్నారులకి శస్త్ర చికిత్సలు చేసి సాధారణ వ్యక్తులుగా మార్చడం కోసం ఒక యజ్ఞం లా బాల భరోసా కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ దివ్యాంగుల జీవితాల్లో వెలుగును నింపుతూ రక్షణ కవచంలా పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి దివ్యాంగు పాలిట రక్షకుడని అన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం మంచి పరిణామం అని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పంపిణీ చేసిన ఉపకరణాలు (1) కార్పొరేషన్ ద్వారా 68. (2) అలింకో సంస్థ ద్వారా 518 మందికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహ్మా రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అవేజ్ చిస్తి, ఐఓసీఎల్ ఈడి, డీ ఎస్ రావు, సీడీపీఓ లు వెంకట రమణ, శైలజ, స్వరాజ్యం, నాజీ,జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, అలింకో సిబ్బంది, 600 మంది దివ్యాంగులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపన కమ్యూనిస్టులు కర్తవ్యం

**అక్షర కలం/ కారేపల్లి:**

, సామాజిక వివక్షత, ఆర్థిక అసమానతలు లేని సమ సమాజ స్థాపన కమ్యూనిస్టులకు కర్తవ్యం అని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర అన్నారు. బుధవారం గుంపెళ్ళగూడెంలో ఎర్రబెల్లి వీరబాబు 18వ వర్ధంతి సభ పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు అధ్యక్షతన జరగగా కే నరేంద్ర మాట్లాడుతూ సంపద మొత్తం కొంతమంది భూస్వాములు పెట్టుబడిదారులు కార్పొరేట్ అధిపతుల దగ్గర పోగు పడకుండా భారతదేశంలో జీవిస్తున్న అన్ని మతాలు అన్ని కులాలు అన్ని వర్గాల ప్రజలకు విద్య ఉపాధి అవకాశాలు కల్పించడం, సంపదను అనుభవించే హక్కు అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించి సమానత్వం సాధించడమే కమ్యూనిస్టుల లక్ష్యమని అందులో భాగంగా కార్మిక వర్గ నాయకత్వంలో జనతా ప్రజాస్వామ్య విప్లవాన్ని సాధించటం వ్యూహంగా సిపిఎం పనిచేస్తున్న ది ఈ క్రమంలో వచ్చే ఎన్నికలు అందులో భాగమని కమ్యూనిస్టుల బలాన్ని నిర్వహించే పోరాటాల, ఉద్యమాలలో కాకుండా ఎన్నికలు వాటిల్లో వచ్చే సీట్ల ఆధారంగా లెక్కిస్తున్నారని ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు కేవలం తంతు మాత్రమేనని ప్రజాస్వామ్య బద్ధంగా ఎలాంటి అవకతవకలు ప్రలోభాలు కల్పించకుండా ప్రజలు తమంతర తాము తమ ఓటు హక్కును వినియోగించుకొనిననాడు, దామాషా పద్ధతిలో ఎన్నికలు జరిగినప్పుడు నిజమైన ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంద ని అలాంటి పరిస్థితి ఇప్పటివరకు వారిని ఇచ్చిన కాంగ్రెస్ బిజెపి కాలరాశాయని, ప్రస్తుతం జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికలు దానిని రుజువు చేస్తున్నాయని రాజ్యాంగ బద్ధంగా స్వతంత్రంగా పని చేయవలసిన ఎన్నికల కమిషన్ ఆర్ఎస్ఎస్ బిజెపిల ప్రభుత్వ సంస్థగా మారిందని కే నరేంద్ర విమర్శించారు. కార్మిక చట్టాలను రద్దు



చేయడం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నడ్డి విరిచడం , మోడీ వాగ్దానం చేసినట్టుగా రైతులకు కనీస మద్దతు ధర చట్టం ఇంతవరకు పార్లమెంట్లో ప్రవేశ పెట్టక పోవడం, అమెరికా ఇజ్రాయిలుకు మద్దతు ఇచ్చిన కారణంగా ఏర్పడిన పెట్రోలు డీజిల్ గ్యాస్ కొరత, నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడం, పేద ప్రజలపై జిఎస్టి పేరుతో పన్నులు వేసి నా, ఉగ్రవాద చర్యలతో దేశం దద్దరిల్లుతున్నా, ప్రతిపక్షాలపై, మెజారిటీ మతాన్ని ఓట్లు పొందేందుకు హిందూ మతంతో సంబంధం లేని హిందుత్వను రెచ్చగొడుతున్న, మైనారిటీలపై మహిళలు పై దాడులు జరుగుతున్నప్పటికీ ఇవంటి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి ఎందుకు గెలుస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను చైతన్య పరచడమే కమ్యూనిస్టుల కర్తవ్యమని, సమస్యలపై పోరాడడం ఎర్రబెల్లి వీరబాబు కి ఇచ్చే నిజమైన నివాళి అని కే నరేంద్ర పిలుపునిచ్చారు.

# జిల్లా కోర్టు ను సందర్శించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### ప్రధాన న్యాయమూర్తిని మర్యాదగా కలిసి సత్కారం

### వేసవికాలం దృష్ట్యా కోర్టు ప్రాంగణంలో కక్షిదారులకు దద్దోజనం, పెరుగన్నం పంపిణీకి శ్రీకారం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: జిల్లా ప్రధాన న్యాయస్థానాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు బుధవారం సందర్శించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీని జిల్లా జడ్జి సత్కరించారు. కోర్టుకు వచ్చే కక్షిదారుల కోసం పెరుగన్నం పంపిణీ


వేసవికాలం తీవ్రమైన ఎండల దృష్ట్యా... జిల్లా ప్రధాన కోర్టుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే కక్షిదారుల కోసం రామసహాయం కల్పనా రెడ్డి జ్ఞాపకార్థం ఏప్రిల్ 28న ప్రారంభమైన దద్దోజనం, పెరుగన్నం పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్వయంగా పలువురు కక్షిదారులకు వడ్డించారు. జూన్ ఒకటో తేదీ వరకు నిరంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు, కక్షిదారులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

సొసైటీ రూమ్ కు.. సొసైటీ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి ఆహ్వానం మేరకు సొసైటీ రూమ్ ను ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సందర్శించారుఈ కార్యక్రమంలో..: సీనియర్ న్యాయవాదులు స్వామి రమేష్ కుమార్, నిరంజన్ రెడ్డి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు యడ్లపల్లి రమేష్, సెక్రటరీ కొప్పుల రవి, దండ సుధాకర్, జిపి రవీందర్, పి పి శరత్ కుమార్ రెడ్డి, ఏజిపి రత్నాకర్, తాళ్లూరి దిలీప్, మహిళా న్యాయవాదులు ఊటుకూరి విజయలక్ష్మి, రాధమ్మ, దేవరకొండ కళ్యాణి, తన్నీరు లలిత, ప్రీతి, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక


## ఆట





# లక్నోలో అన్యాయం జరిగింది.. ముంబైలో అవకాశం వచ్చింది..

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఐపీఎల్ 2026 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో ఉన్నప్పటికీ.. ఇప్పటి వరకు తుది జట్టులో చోటు దక్కక బెంచ్‌కే పరిమితమైన అర్జున్, ఇప్పుడు తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి మరో లీగ్‌లోకి అడుగుపెడుతున్నారు. ముంబై టీ20 లీగ్ ఆడేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అర్జున్ అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఐపీఎల్ 2026 సీజన్ ట్రేడింగ్ విండోలో భాగంగా ముంబై ఇండియన్స్ నుంచి లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి అర్జున్ టెండూల్కర్ మారారు. అయితే లక్నో మేనేజ్‌మెంట్ ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌ల్లో అర్జున్‌ను తుది జట్టులోకి తీసుకోలేదు. నెట్ ప్రాక్టీస్‌కే పరిమితమవుతున్న అర్జున్, తన టాలెంట్ నిరూపించుకునేందుకు సరైన వేదిక కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ తరుణంలో టీ20 ముంబై లీగ్ నాల్గవ సీజన్ అర్జున్ కెరీర్‌కు కీలకం కానుంది. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. ఏ ఆటగాడైనా 12 నెలల కాలంలో కేవలం ఒకే ఒక గుర్తింపు పొందిన రాష్ట్ర లీగ్‌లో పాల్గొనాలి (ఐపీఎల్ మినహా). అర్జున్ టెండూల్కర్ గతేడాది కాలంలో ఇతర రాష్ట్రాల టీ20 లీగ్‌లలో ఆడలేదు కాబట్టి, ముంబై లీగ్‌లో ఆడేందుకు అతనికి అర్హత లభించింది. వాస్తవానికి అర్జున్ ప్రస్తుతం గోవా తరపున దేశవాళీ క్రికెట్ ఆడుతున్నప్పటికీ, గతంలో ముంబై జట్టుకే ప్రాతినిధ్యం వహించినందున ఈ లీగ్‌లో పాల్గొనేందుకు అనుమతి ఇచ్చారు. ముంబై టీ20 లీగ్‌కు సంబంధించిన వేలం ప్రక్రియ మే 2వ తేదీన జరగనుంది. పురుషుల, మహిళల విభాగాలకు వేర్వేరుగా నిర్వహించే ఈ వేలంలో అర్జున్ టెండూల్కర్ పేరును చేర్చాలని బీసీసీఐ ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జూన్ నెల మొదటి 15 రోజుల్లో ఈ టోర్నమెంట్ జరగనుంది. ఐపీఎల్ ముగిసిన వెంటనే ఈ లీగ్ ప్రారంభం కానుండటం అర్జున్ వంటి యంగ్ ప్లేయర్లకు మంచి ప్రాక్టీస్, అవకాశంగా మారుతుంది. అర్జున్ టెండూల్కర్ ఇటీవల రంజీ ట్రోఫీలో గోవా తరపున ఆడుతూ నిలకడగా రాణిస్తున్నారు. లెఫ్ట్ ఆర్మ్ పేసర్ గానే కాకుండా, అవసరమైనప్పుడు బ్యాట్ తో కూడా మెరుపులు మెరిపించగల కెపాసిటీ అతనికి ఉంది. ఐపీఎల్ లో లక్నో టీమ్ అవకాశం ఇవ్వకపోవడంతో, ముంబై లీగ్ ద్వారా తన సత్తా ఏంటో నిరూపించి, వచ్చే సీజన్ కల్లా టీమ్ మేనేజ్‌మెంట్ దృష్టిని ఆకర్షించాలని అర్జున్ భావిస్తున్నారు. సచిన్ వారసుడిగా తన మీద ఉన్న ఒత్తిడిని అధిగమించి ఈ లీగ్‌లో ఎలా రాణిస్తారో చూడాలి.






# వైభవ్ విధ్వంసం చూసి జడుసుకున్న కేఎల్ రాహుల్

ఐపీఎల్ 2026 సీజన్ అనేక సంచలనాలకు వేదికవుతోంది. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను ఆశ్చర్యపరుస్తున్నాడు. ఈ బుడతడి ఆటతీరు చూసి టీమిండియా స్టార్ క్రికెటర్, ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ కేఎల్ రాహుల్ సైతం షాక్ అయ్యారు. తాను కలలో కూడా ఊహించని అద్భుతమిది అంటూ సూర్యవంశీ టాలెంట్‌పై రాహుల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగబోయే 43వ మ్యాచ్‌కు ముందు కేఎల్ రాహుల్ స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



## సినిమా
CINEMA



# విశ్వంభరలో త్రిష లుక్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ ఎపిక్ 'విశ్వంభర' సినిమా ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా నటి త్రిష కృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఆమె క్యారెక్టర్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ పోస్టర్‌లో త్రిష ట్రెడిషనల్ లుక్‌లో డివైన్ ఔరాతో కనిపిస్తూ ఆకట్టుకుంది. అయితే ఇది కేవలం గ్లామర్ పాత్ర మాత్రమే కాదని, కథలో కీలక పాత్ర పోషించబోతుందని స్పష్టమైన సంకేతాలు ఇస్తోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, త్రిష పోషిస్తున్న 'అవని' పాత్ర సినిమా కథలో కీలక మలుపులు తీసుకువచ్చే ప్రధాన అంశంగా ఉండనుంది.



# కల్కి-2 షూటింగ్‌లో ప్రభాస్ చేరిక

ప్రభాస్ అభిమానులతో, సైన్స్ ఫిక్షన్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి 'కల్కి 2898 –2' ఫ్రాంచైజీ. ఇప్పటికే ఫస్ట్ పార్ట్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రభాస్–నాగ్ అశ్విన్ టీం ఇక సీక్వెల్‌తో ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నారని తెలిసిందే. అయితే సీక్వెల్ ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం ఇప్పటికే అమితాబ్ బచ్చన్ షూట్‌లో పాల్గొన్నట్టు ఆసక్తికర అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. తాజాగా మరో ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. హీరో ప్రభాస్ కల్కి సీక్వెల్ షూట్‌లో జాయిన్ అయ్యాడట. ఎక్కువగా నైట్ షూట్స్ ఉండనుండగా.. కొన్ని రోజులపాటు ఈ షెడ్యూల్‌లో పాల్గొనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రభాస్ షూట్‌కు సంబంధించి మేకర్స్ ఏమైనా అప్‌డేట్స్ అందిస్తారేమో చూడాలి. కాగా ఫస్ట్ పార్ట్‌లో దీపికా పదుకొనే పోషించిన సుమతి పాత్ర కోసం సీక్వెల్‌లో ఇంకా ఏ నటిన్ని ÷నైల్ చేయలేదు మేకర్స్. కమల్ హాసన్‌తోపాటు పలువురు కీలక నటీనటులు సీక్వెల్‌లో కనిపించబోతున్నట్టు తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి అప్‌డేట్ రావాల్సి ఉంది. భారీ విజువల్ వండర్‌గా మారిన 'కల్కి'లో ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ లాంటి లీడ్‌యాక్టర్లు నటించడంతో ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది.




# సుకుమార్‌తో రామ్‌చరణ్ తదుపరి చిత్రం జూలైలో పట్టాలకెక్కే అవకాశం

కథానాయకుడు రామ్‌చరణ్ 'పెద్ది' సినిమాని ఇప్పటికే పూర్తి చేశారు. ఇది జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో ఇప్పుడు అందరి చూపు ఆయన తదుపరి చిత్రంపై పడింది. 'ఆర్‌సీ17' వర్కింగ్ టైటిల్‌తో సెట్స్‌పైకి వెళ్లనున్న ఆ సినిమాకి సుకుమార్ దర్శకత్వం వహించనున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ చిత్ర స్క్రిప్ట్ పనులు ఓ కొలిక్కి వచ్చాయని.. సుకుమార్ దీనికి తుది మెరుగులు దిద్దడంలో తలమునకలై ఉన్నారని తెలిసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ సినిమా చిత్రీకరణకు సంబంధించి ఓ ఆసక్తికర కబురు బయటకొచ్చింది. ఈ కొత్త చిత్రాన్ని జులైలో పట్టాలెక్కిం చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మైత్రీకి చెందిన నిర్మాతల్లో ఒకరైన చెర్రీ వెల్లడించారు. 'రంగస్థలం' విజయం తర్వాత చరణ్ – సుక్కు కలయికలో రానున్న రెండో చిత్రం కావడంతో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. దీనికి తగ్గట్లుగానే ఈసారి సుకుమార్ తనదైన శైలిలో మరో శక్తిమంతమైన మాస్ యాక్షన్ కథను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.




# బీబీనగర్ పీఏసీఎస్ చైర్మన్ గా మెట్టు శ్రీనివాస్ రెడ్డి

## బాధ్యతలు స్వీకరించిన చైర్మన్, పాలకవర్గ సభ్యులు





**అక్షర కలం బీబీనగర్**

యాదాద్రి భువనగిరి జిల్లా కో-ఆపరేటివ్ అధికారి (డీసీఓ) సమక్షములో బీబీనగర్ పీఏసీఎస్ చైర్మన్ గా మెట్టు శ్రీనివాస్ రెడ్డి, పాలక వర్గం సభ్యులు బుధవారం బాధ్యతల స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీబీనగర్ పీఏసీఎస్ నుండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తూ రైతులకు సకాలంలో ఋణాలు అందించడానికి కృషి చేస్తామని అన్నారు. రైతులకు సేవ చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని , రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ఆయన తెలిపారు. సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తూ సొసైటీని మొదటి స్థానంలో ఉంచడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు , గ్రామ రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన డీఆర్డీఓ నాగిరెడ్డి



**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

భువనగిరి మండలం హన్మాపురము గ్రామంలో ఫారంఫాండ్ లో జరుగుతున్న పనులను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి టీ. నాగిరెడ్డి బుధవారం పరిశీలించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే వేజ్ సీకర్స్ అందరూ రోజుల పనిని వినియోగించుకొని ఆదాయాన్ని పొందాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, క్షేత్ర సహాయకులు గ్రామంలో ఉపాధి పనులను కోరిన వారికి, ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని సూచించారు. పని ప్రదేశంలో మంచినీరు, నీడ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, 40 మందికి ఒక మెట్ చొప్పున తీసుకొని ఫేస్ అథెంటికేషన్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ద్వారా హాజరు,మెట్ల ద్వారా తీసుకొని సకాలంలో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ బాలస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ సునంద, మేడ్స్ ఉపాధి హామీ వేజ్ సీకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో కార్మికుడి మృతి

## ఏజీఐ గ్లాస్ ప్యాక్ లో జరిగిన సంఘటన

## సమగ్ర విచారణ జరిపించి

## న్యాయం చేయాలని బందువుల డిమాండ్

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా కేంద్రంలోని భువనగిరి శివారులోని ఏజీఐ గ్లాస్ ప్యాక్ కంపెనీలో బుధవారం మేకల రాజు యాదవ్ అనే కార్మికుడి డ్యూటీ లో మృతి చెందాడు. భువనగిరి మండలం హనుమాపురం గ్రామానికి చెందిన మేకల రాజు యాదవ్ ఏజీఐ గ్లాస్ ప్యాక్ కంపెనీ లోపల అనుమానాస్పదంగా మృతి చెందాడని, అతని ముఖం పై గాయాలైనాయని, రాజు యాదవ్ మృతి పై సమగ్ర విచారణ జరిపించి, రాజు యాదవ్ కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# మారుతున్న కాలానికి అనుగుణంగా "పంటలు" పండించాలి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## పాస్ పుస్తకాలు లేకున్నా ఆన్లైన్' వివరాలతోనే రుణాలు ఇవ్వాలని ఆదేశం

## తిప్పర్తిలో రైస్ మిల్ ఏర్పాటుకు హామీ

## సాయిల్ హెల్త్ కార్డులతో భూసార పరీక్షలు

## త్వరలో ప్రత్యేక డ్రైవ్

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**






ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 4 నుండి నిర్వహిస్తున్న రైతు వారోత్సవం లో భాగంగా రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించే క్రమంలో మూడవ రోజైన బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని పానగల్ రైతు వేదికలో జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు కు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులు డిమాండ్ ఉన్న పంటలు పండించాలని, ప్రత్యేకించి ఆయా భూములకు అనుకూలంగా ఉండే పంటలు పండిస్తే అధిక దిగుబడులతోపాటు, అధిక లాభాలు సాధించవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను మంజూరు చేసే ప్రక్రియను ప్రారంభించిందని, ఆయా గ్రామాలలోని భూములకు అనుగుణంగా పంటలు వేసేందుకు జిల్లా యంత్రాంగం తరుపున అవసరమైతే ఒక డ్రైవ్ లా భూముల సారవంతం పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. పండిన పంటకు పూర్తిస్థాయిలో లాభం వచ్చినప్పుడే రైతు అలాంటి పంటల వైపు మొగ్గు చూపుతాడని, మార్కెట్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంటుందని అన్నారు. రైతులు ఒకే పంటను పండించకుండా అన్ని రకాల పంటలు పండించాలని, ప్రస్తుత వ్యవసాయ పద్ధతులు, కొత్తగా వస్తున్న మార్పులపై దృష్టి సారించి మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా పంటలు పండించాలని చెప్పారు. ముఖ్యంగా పంటల సాగుతో పాటు, పండించిన పంటల ద్వారా అధిక లాభాలు పొందేందుకు ఫుడ్ ప్రాసెసింగ్, కోల్డ్ స్టోరేజ్ వంటి సౌకర్యాలు వినియోగించుకొని పంటలు నిల్వ చేసుకోవడం ద్వారా ఎక్కువ ఆదాయం పొందవచ్చని అన్నారు. వ్యవసాయంలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. వరిలో ఎల్లప్పుడూ దొడ్డు బియ్యం కాకుండా, డిమాండ్ ఉన్న సన్న బియ్యం ఇతర రకాల ధాన్యాన్ని పండించాలని రైతులకు సూచించారు. రైతు సంక్షేమంలో భాగంగా తిప్పర్తి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఉన్న భూమిని రైస్ మిల్ ఏర్పాటు చేసేందుకు సుముఖ వ్యక్తం చేసిన నేపథ్యంలో నాబార్డ్, అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలకు ఎలాంటి పాస్ పుస్తకాలు లేకుండా ఆన్లైన్లో భూభారతి వివరాల ఆధారంగా లోన్లు మంజూరు చేయాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిఈఓ ను ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని, ధాన్యం సేకరణను త్వరలోనే పూర్తి చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. రైస్ మిల్లర్లు, లారీలు, వర్షం, తదితర కారణాలవల్ల కొనుగోలులో కొద్దిపాటి జాప్యం ఏర్పడిందని, మిల్లర్లు, హమాలీలు తదితర సమస్యలను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ,ఆర్ అండ్ బి శాఖ మాత్యులతో మాట్లాడి చర్చించి సమస్యలన్నీ అధిగమించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతంధాన్యం తరలించేందుకు 900 లారీలు ఏర్పాటు చేయడం జరిగిందని, కేవలం 20 రోజులలో 3 లక్షల ఇరవై వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ప్రతిరోజు ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులు, సిబ్బందితో టెలికాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్, సమీక్షలు నిర్వహిస్తున్నామని, ధాన్యం సేకరణ వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుతం మిల్లులలో అన్లోడింగ్ సమస్య లేదని తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సహకార శాఖ సొసైటీల ద్వారా అందించే పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రితో పాటు ,జిల్లా కలెక్టర్ ప్రతిరోజు సమీక్షిస్తున్నారని, వారం, పది రోజుల్లో దాన్యం తరలించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, రైతులు ఎల్లప్పుడూ వరినే సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి శాఖ ద్వారా అందించే పథకాల పై రైతులకు అవగాహన కల్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పిఏసిఎస్ అధ్యక్షులు నాగరత్నరాజు, సహదేవరెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, ఎల్డిఎం శ్రామిక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ పాల్గొన్నారు. జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

# నల్లగొండ నగరాభివృద్ధిపై కమిషనర్ ఉన్నత స్థాయి సమీక్ష

## ఎండల దృష్ట్యా జంక్షన్లలో షెడ్స్ ఏర్పాటుకు ఆదేశం

## స్వచ్ఛ సర్వేక్షణ్ 2026పై మెప్మా సిబ్బందికి దిశానిర్దేశం

## క్యూ ఆర్ కోడ్ ద్వారా ఫీడ్‌బ్యాక్ సేకరించాలని సూచన

## పెండింగ్ ఫైళ్లపై అధికారులకు గడువు విధింపు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**






నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ బి. శరత్ చంద్ర అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2026, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరవాసుల నుండి అధిక సంఖ్యలో ఫీడ్‌బ్యాక్ సేకరించే బాధ్యతను మెప్మా సిబ్బందికి అప్పగించారు. క్యూ ఆర్ కోడ్, మొబైల్ యాప్ ద్వారా ఫీడ్‌బ్యాక్ ఎలా నమోదు చేయాలో ప్రజలకు వివరించి, విస్తృత ప్రచారం కల్పించాలని కమిషనర్ సూచించారు.ఎండల తీవ్రత దృష్ట్యా నగరంలోని ప్రధాన ట్రాఫిక్ సిగ్నల్స్, జంక్షన్ల వద్ద వాహనదారులకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా వెంటనే షేడ్స్ (చలువ పందిళ్లు) ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో నగరంలో ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని, నిరంతర సరఫరాకు ఆటంకం కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. లబ్ధిదారుల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందికి, కనీస మౌలిక వసతుల కల్పనపై ఇంజినీరింగ్ శాఖకు ఆదేశాలు ఇచ్చారు.

**---ప్రజావాణి ఫిర్యాదులు..**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నగర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యం. అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు.ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి. రాములు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జె. కృష్ణవేణి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి. అశోక్, అసిస్టెంట్ ఇంజినీర్ అసీమ్ బాబా, రెవెన్యూ ఆఫీసర్ జి. శివరామ్ రెడ్డి, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్

**అక్షర కలం బీబీనగర్**

బీబీనగర్ మండల కేంద్రంలో బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి లతో కలిసి బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని (ఐకేపి) ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ గోలి నర్సింహ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ ఎండి జాకీర్, ఏ పీ ఎం మీనా, సీ సీ శ్రీలత, బీబీనగర్ వార్డు సభ్యులు కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్, మంగ అశోక్, సోమ శివ , నెల్లుట్ల శ్రీశైలం, పిట్టల శ్యామల శ్రీనివాస్, బుర్ర సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బింగి జంగయ్య యాదవ్, పంజాల వేణు గౌడ్, కాసుల సాయి గౌడ్, పొట్ట శరత్, యూత్ కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్, వీఓ అధ్యక్షురాలు పొట్ట సరిత, వీఓఏ మమత, పద్మ, అలివేలు, లావణ్య, నాగమణి, ఆకుల భారత్, మనోజ్, ఉపేందర్, శివ, నాని, నితిన్ పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో “దోపిడీ” ఆపండి





## కలెక్టరేట్ ముట్టడికి సిపిఎం పిలుపు

### నత్తనడకన ధాన్యం సేకరణ.. తూకాల్లో అక్రమాలపై వీరారెడ్డి ఫైర్

### రాజకీయ జోక్యంతో రైతులకు అన్యాయం.. మే 11న భారీ ధర్నాకు సన్నద్ధం

### 45 రోజులు గడిచినా సగం కూడా పూర్తికాని వైనం

### అధికారుల పర్యవేక్షణ శూన్యం

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని తుకాలలో తేడాలు ఉన్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. బుధవారం సిపిఎం రాష్ట్ర కమిటీ మేరకు నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఎల్ బి సి బత్తాయి మార్కెట్లోని డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 45 రోజులు దాటిన నేటికీ 50 శాతం ధాన్యం కూడా సేకరించలేదని నిర్వాహ కేంద్రాలు నత్తనడకన నడుస్తున్నాయని ఆరోపించారు. ఎస్ ఎల్ బి సి కొనుగోలు కేంద్రంలో ఇప్పటికీ 45 రోజులలో 300 మంది రైతులు ధాన్యం తీసుకురాగా 150 మంది రైతుల మాత్రమే కాంటా వేశారని పూర్తి చేయడానికి ఇంకా ఎంత కాలం పడుతుందని ప్రశ్నించారు మరో 15 రోజులలో వర్షాకాలం పంటలకు పనులు ప్రారంభించుకోవాల్సిన రైతులు పంట కావాలి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అకాల వర్షాలు గాలి దుమారాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సరిపడా లారీలు లేక కాంటావేసిన ధాన్యం బస్తాలు నిలువలు పేరుకుపోయి తరుగుదల వస్తుందని ఆరోపించారు. మిల్లర్ల దగ్గర దిగుమతులు ఆలస్యం అవుతున్నాయని 24 గంటలు లోపు మిల్లర్ల దగ్గర దిగుమతి అయ్యే విధంగా అధికారుల పర్యవేక్షణ ఉండాలని డిమాండ్ చేశారు. తూకం వేసే మిషన్లు ఎక్కువ తక్కువ ఉన్నాయని సరైన తూకం వేయడం లేదని అన్నారు. 42 కిలోలు తూకం వేస్తున్నప్పటికీ మిల్లర్లు మరికొంత తాలు పేరుతో తగ్గిస్తూ రైతును నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. మిల్లుల దగ్గర దిగుమతి అయిన తర్వాత వెంటనే ట్రక్ షీట్ ఇచ్చి రైతులకు జవాబుదారీతనం గా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. వచ్చిన రైతులు సీరియల్ ప్రకారం కాకుండా రాజకీయ నాయకులు ప్రోత్బలంతో తమ అనునాయుల రాశులను కాంటాలు వేస్తున్నారని ఆరోపించారు. బస్తాలు నింపి కాంటావేసిన తర్వాత లారీలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హమాలీలు రోజు వచ్చి పని లేకపోవడంతో నిరాశగా వెనుతిరగ వలసి వస్తుందని అన్నారు. జిల్లా కేంద్రం లోని కూతవేటు దూరంలో ఎస్ ఎల్ బి సి ధాన్యం కొనుగోలు కేంద్రం మర్రిగూడ బైపాస్ దగ్గర గల ధాన్య కొనుగోలు కేంద్రం అధికారుల పర్యవేక్షణ లోపబుఇష్టంగా ఉందని అధికార పార్టీ నాయకుల అరాచకాలు ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోయిందని మండిపడ్డారు. లారీలు వెంట వెంటనే పంపించి కాంటాలు తూకాల్లో అక్రమాలు లేకుండా మిషన్లు సక్రమంగా నడిచే విధంగా చూడాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది జరిగిన సహించేది లేదని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం మే 11 సోమవారం జిల్లా కలెక్టరేట్ ముందు రైతాంగంతో కలిసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి నలపరాజు సైదులు ,పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ, రైతులు వెలుగు రాములు దొంద మారయ్య, తోరకప్పుల ఎల్లయ్య, సుంకిరెడ్డి శేఖర్ రెడ్డి, దైద సులోచన, గనిపల్లి పరమేష్, రుద్రాక్ష శ్రీకాంత్, కొత్త రాజు ,బూర్ర రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

## జమీలాపేట లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అక్షర కలం బీబీనగర్**

బీబీనగర్ మండలంలోని జమీలపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులైన భాష బోయిన లక్ష్మి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారి మహేందర్, జమీలాపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బార్ల మల్లికార్జున్ రెడ్డి, ఉప సర్పంచ్ త్రిపురబోయిన బాలమణి మల్లేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి కుమ్మిడి సుభాష్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చినాల సుదర్శన్ యాదవ్, జమీలాపేట వార్డు సభ్యులు కొరిమిళ్ళ శ్రీనివాస్ రెడ్డి, బండారి సురేష్,సయ్యద్ హర్షద్ అలీ, బార్ల వెంకట్ రెడ్డి, భాష బోయిన యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండలో ఉపాధి హామీ పనుల తనిఖీ



**కోదాడ అక్షరకలం**

కోదాడ మండలం గుడిబండ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో ఇస్సాకు హుస్సేన్ తనిఖీ చేశారు. గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పనుల నాణ్యత, అమలు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ, పిఏసిఎస్ చైర్మన్ ఓ. శ్రీనివాసరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, ఫీల్డ్ ఆఫీసర్ బిక్షం, ఉపాధి హామీ కూలీలు హుస్సేను, బుజ్జయ్య, వీరబాబు, మాసిపోయిన రాములు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యా పథకం

### ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**అక్షరకలం నల్గొండ**

జిల్లాలోని అర్హత కలిగిన ప్రైవేటు జూనియర్ కళాశాలల నుండి 2026 -27 విద్యా సంవత్సరానికి గాను ‘కార్పొరేట్ విద్యా పథకం’ కింద ఎంపిక కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు ఇంచార్జి షెడ్యూల్డు కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు వి. వెంకట కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.
?ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యాబోధన, మెరుగైన రెసిడెన్షియల్ వసతి, జాతీయ స్థాయి కాంపిటేటివ్ పరీక్షల్లో అత్యుత్తమ ఉత్తీర్ణత శాతం కలిగిన కళాశాలలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.
దరఖాస్తు విధానం.. ఆసక్తి గల కళాశాల యాజమాన్యాలు వ-జ్ఞుం వెబ్‌సైట్ ద్వారా తమ యూజర్ ఐడీ, పాస్వర్డ్‌లను ఉపయోగించి ఆన్లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.
అవసరమైన పత్రాలు..గత ఐదేళ్లకు సంబంధించిన అకాడమిక్ ప్రొఫైల్‌తో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను జతచేయాలి.గడువు తేదీ..ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన అనంతరం, హార్డ్ కాపీలను అన్ని ధ్రువపత్రాలతో కలిపి 12 మే 2026 సాయంత్రం 5:00 గంటల లోపు నల్గొండలోని ఉప సంచాలకులు, షెడ్యూల్డు కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఫీజు వివరాలు.. ఈ పథకం కింద ఎంపికైన కళాశాలలకు, ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థికి ప్రభుత్వం నిర్ణయించిన విధంగా రూ. 35,000 బోధనా రుసుము, రూ. 3,000 పాకెట్ మనీని ప్రభుత్వం చెల్లిస్తుంది.?నిర్ణీత గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబోమని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని అర్హత గల కళాశాలలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చీమిర్యాల పిఎసిఎస్ చైర్మన్‌గా కొత్త రఘుపతి బాధ్యతలు స్వీకరణ

**కోదాడ అక్షరకలం**

చీమిర్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) చైర్మన్‌గా కొత్త రఘుపతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రాంతానికి చెందిన సర్పంచులు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చీమిర్యాల సర్పంచ్ కొత్త గురవయ్య, ధోరకుంట సర్పంచ్ పాలకి సురేష్, నల్లబండగూడెం సర్పంచ్ అలసకాని భవాని శరబశ్వరరావు, మంగళ తండ సర్పంచ్ దారావత్ బాబ్జి, సీఈవో జొన్నలగడ కృష్ణతో పాటు డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త రఘుపతి మాట్లాడుతూ, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.



## ఆడపిల్లలకు ఆత్మరక్షణ అవసరం: డీఎస్పీ శ్రీనివాస రావు

### దేవరకొండలో కరాటే సమ్మర్ క్యాంప్ ప్రారంభం



**అక్షరకలం దేవరకొండ**

నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మరక్షణ విద్యలను నేర్చుకోవాల్సిన అవసరం ఉందని దేవరకొండ డీఎస్పీ శ్రీనివాస రావు అన్నారు. బుధవారం స్థానిక స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన కరాటే సమ్మర్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరాటే వల్ల శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు. అసోసియేషన్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. విద్యార్థులకు కరాటే కిట్లు అందజేసిన నేలవలపల్లి మాజీ సర్పంచ్ జి. శ్రీనివాస్ రెడ్డికి అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు తాళ్ల శ్రీధర్ గౌడ్, కృష్ణ కిషోర్, ఉమా మహేష్, కరాటే మాస్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. వివరాలకు 9603174937 సంప్రదించగలరు.

## వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా దేవరకొండ నాయకురాలు గుంజ రేణుక నారాయణ

**అక్షరకలం దేవరకొండ**

దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ జెడ్పీటీసీ గుంజ రేణుక నారాయణ ని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ పదవి వరించింది. పార్టీ పట్ల ఆమె చూపుతున్న విధేయత, నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతం కోసం చేసిన కృషిని గుర్తించి ప్రభుత్వం ఈ కీలక బాధ్యతను అప్పగించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాధారణ మహిళా కార్యకర్త స్థాయి నుండి పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన తనను గుర్తించి, ఇంతటి గౌరవప్రదమైన పదవిని అప్పగించినందుకు సంతోషంగా ఉందన్నారు. పదవుల కోసం కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే వారికే కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని ఈ నియామకం ద్వారా మరోసారి నిరూపితమైందని ఆమె పేర్కొన్నారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వడ్డెర సామాజిక వర్గ అభివృద్ధి కోసం, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన వారందరికీ చేరవేయడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.దేవరకొండ ప్రాంతానికి చెందిన నాయకురాలికి రాష్ట్ర స్థాయి పదవి దక్కడం పట్ల నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



## శ్రీరాముల పవన్ జ్ఞాపకార్థం సాయి భోజన్

**బెల్లంపల్లి, మే 06 అక్షర కలం:**

బెల్లంపల్లి పట్టణంలో బుధవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు శ్రీరాముల ఎల్లమ్మ ఎల్లయ్య వారి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్ బాయ్ సహకారంతో శ్రీరాముల పవన్ జ్ఞాపకార్థం పట్టణంలోని పేదవారికి, వృద్ధులకు, యాచకులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు తెలిపారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియా అంబేద్కర్ చౌరస్తా వద్ద బాటసారులకు, పేద ప్రజలకు, అన్నార్తులు సాయి భోజన్ అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని సూచించారు. ట్రస్ట్ తో ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ లు తెలిపారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, ఈగురపు భాస్కర్, దాతలు శ్రీరాముల ఎల్లమ్మ, ఎల్లయ్య, మల్లేష్, రమా, చిరంజీవి, సమత, అజయ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్ బాయ్, పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సులన్నీ వాటర్ ట్యాంక్ సెంటర్ కు రావాలి

### నల్గొండ డిపో మేనేజర్‌కు మున్సిపల్ చైర్మన్ వినతి

### సానుకూలంగా స్పందించిన అధికారులు

**అక్షరకలం,చండూరు**

చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, నల్గొండ నుండి వచ్చే లోకల్ బస్సులన్నింటినీ పట్టణంలోని వాటర్ ట్యాంక్ సెంటర్ వరకు నడపాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు బుధవారం నల్గొండ డిపో మేనేజర్ రమణకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుత బస్టాండ్ పట్టణానికి దూరంగా ఉండటం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కావున లోకల్ బస్సులు వాటర్ ట్యాంక్ వరకు వచ్చి ప్రయాణికులను దింపడంతో పాటు, ఉదయం వేళల్లో అక్కడి నుండే ప్రయాణికులను ఎక్కించుకుని నల్గొండకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై డిపో మేనేజర్ రమణ సానుకూలంగా స్పందిస్తూ, రెండు రోజుల్లోనే ఈ సమస్యను పరిష్కరించి బస్సులను వాటర్ ట్యాంక్ వరకు నడుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట కౌన్సిలర్లు కటకం రమేష్, బుషిపాక వాసు, కో-ఆప్షన్ మెంబర్ కల్లెట్ల చంద్రకళ మారయ్య, నాయకులు గజ్జల కృష్ణారెడ్డి, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అధికారం పోయినా అహంకారం తగ్గలేదు

## కేటీఆర్ వ్యాఖ్యలపై ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే వేముల వీరేశం ధ్వజం.

అక్షర కలం: చిట్యాల



సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన తాజా వ్యాఖ్యలపై ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ అధికారం పోయిన అహంకారం తగ్గలేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బుధవారం నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ కేటీఆర్ మాట్లాడిన మాటలు చూస్తుంటే ఒంటి నిండా అహంకారంతో మాట్లాడినట్టు ఉందని, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని పట్టుకొని నోటికొచ్చినట్టు అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదని అన్నారు. పాలనకు పనికిరారని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టినా మీకు అహంకారం తగ్గలేదు అని ధ్వజమెత్తారు. వరంగల్‌లో శృతి ఎన్‌కౌంటర్ చేసింది మీరు కాదా? వరి వేస్తే ఉరి' అని చెప్పింది మీరు కాదా? రుణమాఫీ చేస్తామని రైతుల్ని మోసం చేస్తే, మా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసి చూపించింది అని, ఈ రాష్ట్రాన్ని డ్రగ్స్‌కు కేంద్రంగా మార్చిన ఘనత మీదే అని విమర్శించారు. కేసీఆర్ ఒక్కనాడైనా అసెంబ్లీకి వచ్చారా? ప్రజా సమస్యల మీద మాట్లాడారా? సోనియా గాంధీ తెలంగాణ ఇస్తేనే నువ్వు మంత్రివి అయ్యావు. లేకుంటే ఏమయ్యేవాడివి? ఈ దేశం కోసం అనేక త్యాగాలు చేసిన కుటుంబం గాంధీ కుటుంబం అని, ఈ రాష్ట్రాన్ని దోచుకు తిన్న కుటుంబం కేసీఆర్ కుటుంబం అని మండిపడ్డారు. దొర అహంకారాన్ని తెలంగాణ సమాజం ఎన్నడూ క్షమించదు అని అన్నారు. రామారావు నువ్వు పెద్ద డ్రామా రావు అని, అధికారం లేక పిచ్చి కూతలు కూస్తున్నావు అని అన్నారు. నేడు మేము ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 6 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని, బీజేపీ తీసుకొచ్చిన ప్రతి నల్ల చట్టం వెనక బీఆర్ఎస్ పార్టీ ఉంది అని ఆయన పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతోనే పేదల సొంతింటి కల సాకారం

### మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



అక్షరకలం, చండూరు

చండూరు మున్సిపాలిటీలోని లకినేనిగూడెం 3వ వార్డులో లబ్ధిదారుడు పాశం యాదిరెడ్డి నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమం మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేదలకు ఒక వరం లాంటిదని, ఇది ఎన్నో కుటుంబాల సొంతింటి కలను నిజం చేస్తూ వారి జీవితాల్లో సంతోషాన్ని నింపుతోందని కొనియాడారు. ఈ సందర్భంగా నూతన గృహ ప్రవేశం చేసిన యాదిరెడ్డి దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు బుషిపాక వాసు, కోడి సుష్మ వెంకన్న, కటకం రమేష్, కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, షేక్ ఖలీల్, మొగుదాల సత్తమ్మ వెంకన్న, షేక్ సలీమా షరీఫ్ లతో పాటు వార్డ్ ఆఫీసర్లు జి. శ్రీరాములు, బి. సాయిరాం, బిల్ కలెక్టర్ జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే భూసార రక్షణ

### ఆర్ వై ఎస్ ఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీరజ



అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం

రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లడం ద్వారానే భూమి ఆరోగ్యాన్ని కాపాడగలమని ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ. నీరజ పేర్కొన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఉన్న గుండ్రాంపల్లి మరియు సుంకెనపల్లి గ్రామాలను సందర్శించారు. ?గత ఏడాది నవంబర్‌లో నియమించబడిన ఈసీఆర్పీల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల పొలాలను స్వయంగా సందర్శించి, పంటల సాగు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయన పద్ధతిలో సాగు చేసే రైతులు కూడా పీఎండీఎస్ పద్ధతిని అనుసరించి యూరియా, డీఏపీల వాడకాన్ని గణనీయంగా తగ్గించాలని సూచించారు. ప్రధాన పంటలతో పాటు అంతర పంటలను సాగు చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు. ?ఆర్ వై ఎస్ ఎస్ ప్రస్తుతం దేశంలోని 22 రాష్ట్రాలతో పాటు మూడు దేశాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరిస్తోందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్ వై ఎస్ ఎస్ టీమ్ లీడర్ శ్రీ హుమాయున్, యశ్వంత్ రెడ్డి, ఈసీఆర్పీలు రవితేజ, కోటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు బండ నీరజ నరసింహ, మైల నరసింహ, గోపగాని కవిత కృషయ్య, వెంకటేష్, శేఖర్, స్వామి, మంగమ్మ, రవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చిట్యాలలో ఎస్సీ యాక్షన్ ప్లాన్ పథకాల ఇంటర్వ్యూలు

అక్షర కలం : చిట్యాల

చిట్యాల మండల పరిధిలోని షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులకు 2025-26 సంవత్సరానికి గాను ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద వివిధ పథకాలకు ఎంపిక చేసేందుకు మే 7వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి ఎస్.పి. జయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ?జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయి కమిటీ ద్వారా ఈ ఎంపిక ప్రక్రియ జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల నుండి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయని, సంబంధిత బ్యాంకులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కెనరా బ్యాంక్) చెందిన మేనేజర్లు అందరూ ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో కోరారు. అర్హులైన అభ్యర్థులు తమ వెంట అవసరమైన ధృవపత్రాలతో మే 7వ తేదీ ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆమె సూచించారు.



## అప్పు తీర్చమన్నందుకు వృద్ధురాలి హత్య: నిందితుడి అరెస్ట్



అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం

అప్పు తీర్చమని ఒత్తిడి చేసినందుకు వృద్ధురాలిని హత్య చేసిన కేసులో నిందితుడిని నార్కట్‌పల్లి పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. నలగొండ డీఎస్పీ శివరాం రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన రెబ్బ జానకమ్మ (72) వద్ద అదే గ్రామానికి చెందిన కొలను కార్తీక్ (24) రూ. 1.18 లక్షలు అప్పు తీసుకున్నాడు. ఆ డబ్బు తిరిగి ఇవ్వాలని ఆమె ఒత్తిడి చేయడంతో, 2024 ఆగస్టు 2న ఆమెను గొంతు నులిమి హత్య చేసి బంగారం దోచుకెళ్లాడు. అనంతరం విజయవాడలో తలదాచుకున్న నిందితుడు, మంగళవారం తిరిగి గ్రామానికి వస్తుండగా పోలీసులు నిఘా ఉంచి పట్టుకున్నారు. నిందితుడి నుంచి బైక్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఛేదించడంలో చురుకైన పాత్ర పోషించిన నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్సై విష్ణుమూర్తి, హెడ్ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుళ్లు సత్యనారాయణ, గిరిబాబు, సాయి లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రజలకు గమనిక

### నల్గొండ ఏసీబీ కార్యాలయం మార్పు

అక్షరకలం నల్గొండ

నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల ప్రజలకు అవినీతి నిరోధక శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. నల్గొండ రేంజ్ ఏసీబీ కార్యాలయాన్ని ప్రస్తుతమున్న చోటు నుండి పాత అర్ అండ్ బి కార్యాలయ (పాత మున్సిపల్ కార్యాలయం) ప్రాంగణంలోకి మార్చినట్లు ఎసిబి డిఎస్పి జగదీష్ చందర్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అవినీతికి వ్యతిరేకంగా ఫిర్యాదు చేయాలనుకునే బాధితులు లేదా సమాచారం అందించాలనుకునే పౌరులు ఇకపై ఈ కొత్త కార్యాలయాన్ని సంప్రదించవలసిందిగా కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేసినా లేదా అవినీతికి పాల్పడినా ?టోల్ ఫ్రీ నంబర్ 1064 ద్వారా ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. అదే కాకుండా ఏసీబీ వెబ్‌సైట్ లేదా కార్యాలయంలో అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా కూడా సమాచారాన్ని అందించవచ్చని తెలిపారు. ఎం. జగదీశ్ చందర్ డిఎస్పీ నల్గొండ రేంజ్ 9154388918, బి. వెంకటరావు ఇన్‌స్పెక్టర్, నల్గొండ రేంజ్ 9154388920, బి. కిషన్ ఇన్‌స్పెక్టర్, నల్గొండ రేంజ్ 9154388921 అధికారులను సత్వర స్పందన కోసం నేరుగా సంప్రదించవచ్చని వెల్లడించారు.

## జిల్లా ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు నిబంధనలు పాటించాలి... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

మెదక్ /కొల్చారం మే06( అక్షర కలం):-

జిల్లాలో నూతన ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.బుధవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలకు ప్రభుత్వ శాఖల కేటాయింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన జిల్లా ఔట్సోర్సింగ్ ఏజెన్సీలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు క్రమంగా జీతాలు, ఈఎస్ఐ, పిఎఫ్ ఇతర సౌకర్యాలను తప్పకుండాఅందించాలన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించని ఏజెన్సీలను బ్లాక్లిస్టులో పెట్టి, వేరే ఏజెన్సీలకు అందిస్తామన్నారు. జిల్లా ఔట్సోర్సింగ్ ఏజెన్సీ లపై ప్రతి మూడు నెలలకు సమీక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రామరాజు, జిల్లా విద్యాధికారి శ్రీరామ్, శిశు సంక్షేమ శాఖ అధికారి హేమ భార్గవి, లేబర్ ఆఫీసర్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకకు హాజరైనా అక్షర కలం గద్వాల్ జిల్లా రిపోర్టర్ సిరిగిరి కృష్ణ పావని





పెబ్బేర్ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కు చెందిన కౌన్సిలర్ తాటికొండ కృష్ణ అన్న కొడుకు రాంప్రసాద్ వివాహం సుమలతతో , వివాహానికి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిరువాటి శ్రీనివాసులు కుమారి చిన్న నరసింహ వారి కుటుంబ సభ్యులు తో హాజరై నవవధులను తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

## కుటుంబాలతో సహా మరో పోరాటానికి సిద్ధం

### నీటి మూటలైన ఏరియా జిఎం, కార్మిక శాఖ మంత్రి హామీ

### సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు)దూలం శ్రీనివాస్

మందమర్రి, మే 06 అక్షర కలం:

సింగరేణి ఏరియాలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు విధులు కల్పించాలని డిమాండ్ చేస్తున్న పోరాటాన్ని మరింత ఉధృతంగా నిర్వహించేందుకు కుటుంబాలతో సహా మరో పోరాటం చేయడానికి సిద్ధమవుతున్నామని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ తెలిపారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణి ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఎస్ అండ్ పిసి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల టెండర్ ఫిబ్రవరిలో ముగిసిన, ఇప్పటివరకు కొత్త టెండర్ పిలవకపోవడంతో మూడు నెలలుగా విధులు లేక, వేతనాలు రాక, 213 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఇబ్బందులు పడుతున్నారని, కొత్త టెండర్ పిలిచి విధులు కల్పించాలని చేసిన పోరాటంలో భాగంగా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ గత నెలలో హామీ ఇవ్వగా, ఆయనపై గల గౌరవంతో, అదేవిధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మీద నమ్మకంతో పోరాటాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. కానీ 15 రోజులు గడిచిన, ఇప్పటివరకు ఎలాంటి కదలిక లేకపోవడంతో కార్మికులంతా తిరిగి కుటుంబాలతో సహా పోరాటానికి సిద్ధం కావాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల విషయంలో ఏరియా జిఎం తోపాటు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ సైతం స్పందించి, హామీ ఇచ్చి, నెలలు గడుస్తున్నాయే తప్ప, సమస్య పరిష్కారం అయ్యే మార్గం కనిపించకపోవడంతో అధికారులు, కార్మిక శాఖ మంత్రి మాటలు నీటి మూటలే అని తేలిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు, నేతలు ఇచ్చిన హామీని నిలుపుకోలేకపోవడంతో మరల తిరిగి పోరుబాట పట్టాలని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులతో పాటు, వారి కుటుంబ సభ్యులు సైతం ముందుకు వస్తామని తెలియజేయడంతో తిరిగి పోరాటానికి కార్యచరణ రూపొందించుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు, నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ స్పందించి, సమస్యకు పరిష్కారం చూపించకపోతే రాబోయే రోజుల్లో జరిగే పోరాటానికి సింగరేణి అధికారులు, నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య**



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 06:**

ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. బుధవారం జిల్లాలోని కాసిపేట మండలం తాటిగూడ గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తో కలిసి సందర్శించి గ్రామ పంచాయతీ పరిధిలోని రహదారులు, మురుగు కాలువలు, ఓపెన్ వెల్స్, సామాజిక ఇంకుడు గుంతలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఆదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని తెలిపారు. గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని, పూర్తి పని దినాలు కల్పించాలని అన్నారు. ప్లాస్టిక్ వాడక నిషేధం గురించి అవగాహన కల్పిస్తూ, గ్రామపంచాయతీలో జరిగే గ్రామ ప్రజల శుభ కార్యక్రమాలకు, ఇతర చిన్న చిన్న కార్యక్రమాలకు కేవలం స్టీల్, అల్యూమినియం, ఇత్తడి వస్తువులను మాత్రమే వినియోగిస్తున్న విషయం తెలుసుకుని గ్రామపంచాయతిని ఆకస్మికంగా సందర్శించి వినియోగిస్తున్న వస్తువులను పరిశీలించి వివరాలు ప్రజలను అడిగి తెలుసుకొని గ్రామ పంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని అభినందించారు. అనంతరం మండలంలోని గట్ రావుపల్లి గ్రామ పంచాయతీ, సాలేగూడ గొండ్వానా పంచాయతీ రాయి సెంటర్ కేంద్రాన్ని సందర్శించి అమరవీరుడు కొమురంభీమ్ కు నివాళులు అర్పించి రాయి సెంటర్ కమిటీ సభ్యులు, గ్రామస్థులతో ముఖాముఖి కార్యక్రమానికి హాజరయ్యారు. రాయి సెంటర్ విధి విధానాలు, ఉపాధి హామీ పథకం పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీల్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి సఫ్దర్ అలీ, పంచాయతీ కార్యదర్శి మౌనిక, తాటిగూడ సర్పంచ్ మడావి వెంకటేష్, ఉపసర్పంచ్ తమ్మినేడి విజయలక్ష్మి, శ్యామ్ శేఖర్, రాయి సెంటర్ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మంద తిరుమలరెడ్డి

**మండల అధ్యక్షుడిగా కదారి జీవన్ కుమార్**





**మందమర్రి, మే 06 అక్షర కలం:**

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా మంద తిరుమల్ రెడ్డి, మండల అధ్యక్షుడు కదారి జీవన్ కుమార్ లు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బి మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి సూచన మేరకు తిరుమల్ రెడ్డి, జీవన్ కుమార్ లను పట్టణ, మండల అధ్యక్షులుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు, సన్నిహితులు, ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంద తిరుమల్ రెడ్డి, కదారి జీవన్ కుమార్ లు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ప్రతి కార్యకర్తతో కలిసి పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి, రానున్న ఎన్నికల్లో మరల కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.

# మున్సిపాలిటీ స్థలంలో అడ్డగోలుగా ఏర్పాటు చేసిన వాటిని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మరియు ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు - మున్సిపల్ అధికారుల సమక్షంలో మార్కింగ్

**మార్కింగ్ లోపలికి షాపులు ఉండాలి - మున్సిపల్ అండ్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు**

అక్షర కలం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి

గద్వాల మున్సిపాలిటీలో అక్రమంగా నిర్మించిన వివిధ రకాల షాపులపై పోలీసులు మరియు మున్సిపల్ అధికారులు సంయుక్తంగా చర్యలు ప్రారంభించారు. గద్వాల పట్టణ కేంద్రంలో పలు ప్రాంతాలలో (కృష్ణవేణి చౌక్ నుంచి అంబేద్కర్ చౌక్ మరికొన్ని ప్రాంతాలలో) అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిపై మార్కింగ్ చేపట్టారు ట్రాఫిక్ పోలీసులు గద్వాల మున్సిపల్ అధికారులు. ఈ చర్యలు ప్రజల భద్రత మరియు పట్టణ ప్రణాళికను కాపాడేందుకు చేపట్టినవని అధికారులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వాటిపై బుధవారం రోజు ట్రాఫిక్ పోలీసులు మరియు మున్సిపల్ అధికారుల సమక్షంలో ఎరుపు గుర్తులు వేసి హెచ్చరికలు జారీ చేశారు.




అక్రమ నిర్మాణాల యజమానులకు ముందస్తు సమాచారం అందించారు. మున్సిపల్ చట్టాలను పాటించాలని, పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసుల సహకారంతో ఈ చర్యలు సాఫీగా కొనసాగుతున్నాయి. ప్రజలు చట్టాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే తొలగించబడే చర్యలు తప్పవని తెలిపారు. పట్టణ అభివృద్ధి దృష్ట్యా ఈ చర్యలు అవసరమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మరియు గద్వాల జిల్లా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ గద్వాల జిల్లా ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మరియు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం సకాలంలో కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించాలి

## జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల మే 6 (అక్షర కలం)**



జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండల కేంద్రం మండల పరిధిలోని గోదూరు మరియు తిమ్మాపూర్ తాండ గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో మరియు జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు, టార్ఫలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున ఉరుములు మెరుపులతో కూడుకున్న వర్షాలు కురిస్తే రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని అన్నారు. ఈ పరిశీలనలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, మండల తహసిల్దార్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 06:**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, పౌరసరఫరాల శాఖ అధికారులు, రవాణా గుత్తేదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న వరి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో గోదాములను తక్షణమే ప్రారంభించి, ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని నిల్వ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 10 రైస్ మిల్లులు పని చేస్తున్నాయని, సుముఖ్ గోదాం సామర్థ్యం 20 వేల మెట్రిక్ టన్నులు ఉండగా, ఇతర గోదాముల సామర్థ్యం మొత్తం 61 వేల మెట్రిక్ టన్నులుగా ఉందని తెలిపారు. ఈ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగిస్తూ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం రైస్ మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు ఇప్పటికే విడుదల చేసినందున మిల్లర్లు ఆలస్యం చేయకుండా బిల్లుల ప్రకారం వరి ధాన్యం తీసుకుని మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. మిల్లుల బ్యాంక్ గ్యారంటీలను సమీక్షించి, అర్హత ఉన్న మిల్లులకు వరి ధాన్యం విడుదల చేయాలని, జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి, వరి ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి తప్పనిసరిగా శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో సన్నాల సాగు 90 శాతానికి పైగా ఉన్నందున, కొనుగోలు పరిమాణాన్ని గత సంవత్సరాల కంటే మరింత పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. జిల్లాలో అందుబాటులో ఉన్న గోనె సంచులను మిల్లర్లు పరస్పర అవగాహనతో అవసరమైన చోట వినియోగించుకోవాలని, గోనె సంచుల కొరత ఎక్కడా లేకుండా చూసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తమ బాధ్యతలను క్రమంగా నిర్వర్తిస్తూ, రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలును పారదర్శకంగా చేపట్టి సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో చెల్లింపులు జరిగేలా సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా సహకార శాఖ అధికారులతో వరి ధాన్యం కొనుగోలు పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలను పరిశీలించి కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ సంవత్సరంలో జిల్లాలో వరి ధాన్యం దిగుబడి అంచనా సుమారు 1 లక్ష 50 వేల మెట్రిక్ టన్నుల నుండి 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు వచ్చే అవకాశం ఉందని, కొనుగోలు కేంద్రాలలో వరి శుభ్రపరిచే యంత్రాలను ఏర్పాటు చేసి, రైతులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో హమాలి చార్జీలకు సంబంధించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రవాణా గుత్తేదారులతో కుదుర్చుకున్న ఒప్పందాలు పూర్తైన తరువాత మాత్రమే రవాణా చార్జీలు చెల్లించబడతాయని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమయానికి సేవలు అందేలా సహకార శాఖ, సంబంధిత విభాగాలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణా సంస్థలో 2026-27కు పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు అర్హత గల బాలికల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**అక్షర కలం జోగులంబ గద్వాల జిల్లా ప్రతినిధి**



హైదరాబాద్ నందు 3 సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులకు 2026-27 విద్యా సంవత్సరానికి తల్లిదండ్రుల కోల్పోయిన అనాధ బాలికలు, నిరాశ్రయులు,చైల్డ్ హోమ్స్/మహిళా సంస్థలలో ఉన్న బాలికలు,అక్రమ రవాణాకు గురైన బాధితులు మరియు దివ్యాంగ బాలికలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ సంస్థలో సివిల్,ఎలక్ట్రికల్ ఽ ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్,ఎలక్ట్రానిక్స్ ఽ కమ్యూనికేషన్,సెమీకండక్టర్ టెక్నాలజీ,ల్యాండ్‌స్కేప్ డిజైన్ వంటి డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయని,ప్రతి కోర్సులో 60 సీట్ల చొప్పున మొత్తం 360 సీట్లు ఉన్నాయని చెప్పారు.ఈ మొత్తం సీట్లలో 70% సీట్లు అనాధ మరియు నిరాశ్రయ బాలికలకు కేటాయించబడినట్లు,అలాగే 3% సీట్లు దివ్యాంగులకు కేటాయించినట్లు తెలిపారు.

అర్హతగా కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత ఉండాలని,పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాయకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఎంపికైన అభ్యర్థులకు ఉచిత విద్యతో పాటు వసతి సౌకర్యం కూడా కల్పించబడుతుందని తెలిపారు. కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు (అనాధలకు మినహాయింపు), తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రం,సంబంధిత సంస్థ నుండి బోనఫైడ్ సర్టిఫికేట్,టీసీ,అధ్యయన ధృవీకరణ పత్రం,పదవ తరగతి మార్కుల మెమో సమర్పించాలన్నారు.అభ్యర్థులు అవసరమైన ధృవీకరణ పత్రాలతో పాటు పూర్తి చేసిన దరఖాస్తులను మే 25,2026లోగా హైదరాబాద్‌లోని డైరెక్టర్, మహిళాభివృద్ధిడశిశు సంక్షేమ శాఖ ౘ8-3-222,మధురానగర్, సారథి స్టూడియో సమీపంలో, యూసఫ్ గూడ,అమీర్‌పేట్, హైదరాబాద్ --500038 కార్యాలయానికి పంపించాలని సూచించారు.మరిన్ని వివరాలకు గద్వాల పాత కలెక్టరేట్‌లోని బాలరక్షా భవన్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ తీరుతో ధాన్యం కొనుగోలు ఆలస్యం..

**నిబంధనలు సడలించి కొనుగోలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం..**

**తడిసిన వరి ధాన్యం, మక్కజొన్నలను పరిశీలించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి మే 6 (అక్షర కలం)**



ధాన్యం కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధనలు కొనుగోలులో ఆలస్యం జరిగిందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం రాత్రి జగిత్యాల జిల్లాలో కురిసిన ఆకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ బుధవారం ఉదయం పరిశీలించారు. ధర్మపురి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యం, మక్కజొన్నలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ విధానాన్ని తీసుకువచ్చింది అని అన్ లైన్ లో ట్రక్ షీట్ తో పాటు ధాన్యం తరలిస్తున్న వాహనాలకు జిపిఆర్ఎస్ వంటి సాంకేతిక సమస్యలతో కొనుగోలు 15 రోజులు ఆలస్యంగా ప్రారంభమైనట్లు మంత్రి వివరించారు. కేంద్రం తీసుకొచ్చిన నిబంధనలతో రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో నిబంధనలను సడలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు పాత పద్ధతిలో ధాన్యం కొనుగోలుకు ఆదేశాలు జారీ చేయడంతో కొనుగోలు ప్రారంభమైనట్లు మంత్రి వివరించారు. వారం పది రోజుల్లో మార్కెట్ యార్డుల్లో ఉన్న ధాన్యంతో పాటు మక్కజొన్న కొనుగోలు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రైతులు ఎవరు ఆందోళన పడవద్దు ధర్నాలు రాస్తారోకోలకు దిగవద్దని రైతులు పండించిన పంటను చివరి గింజ కొనుగోలు చేసే బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి తెలిపారు. అధికారులు సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని మంత్రి సందర్భంగా సూచించారు. రైతులకు కొనుగోలు విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్న సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని మంత్రి సూచించారు. రైతులకు ఉన్న సమస్యలు తన దృష్టికి తీసుకెళ్తే పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, చిలుముల లక్ష్మణ్, వేముల రాజు, సౌల్ల నరేష్, చీపురుశెట్టి రాజేష్ తదితరులు ఉన్నారు.

## రైతు వారోత్సవాల్లో పాల్గొన్న సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి

**అక్షర కలం జోగులంబ గద్వాల జిల్లా ప్రతినిధి**



రైతు సంక్షేమానికి తెలంగాణ సర్కార్ పెద్దపీట వేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి రైతుల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారు. ప్రతి పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగల్ విండో అధ్యక్షులు ఎస్ తిమ్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జరిగిన రైతు వారోత్సవాల్లో సింగల్ విండో చైర్మన్ శేషంపల్లి తిమ్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, 2 లక్షల రూపాయల రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్, రైతు భరోసా, ఉచిత విద్యుత్, పంటల మద్దతు ధరలు వంటి పథకాలు రైతులకు అండగా నిలుస్తున్నాయని వివరించారు. రైతు వేదికలు రైతుల సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమైన వేదికలని, ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి పథకం రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూపొందించబడిందని ఆయన పేర్కొన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి కె రాజశేఖర్ మాట్లాడుతూ... భూసార పరీక్షలు... దాని ఉపయోగాలు, రైతులకు అవగాహన కల్పించారు.

# అందివచ్చిన అవకాశాలనుఉపయోగించుకోండి.

ఐటిడిఏ,సహాయ ప్రాజెక్ట్ అధికారి డేవిడ్ రాజ్,



అక్షర కలం / భద్రాచలం

నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులుజీవితంలోస్థిరపడటానికి వై టి సి ద్వారా అందించే శిక్షణలు ఉన్న ఊరినివదిలిబాహ్యప్రపంచాన్ని చూసే విధంగా వారికి ప్రేరేపించిఅంది వచ్చిన అవకాశాలనుసద్వినియోగం చేసుకునేలా సంబంధిత శిక్షకులు యువతీ యువకులకు అవగాహన కల్పించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.బుధవారం నాడు ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీలో నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు సర్ సెంటర్ కార్యకలాపాలకుసంబంధించిన అంశాలను శిక్షకులతో మరియు యువతీ యువకులతో ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న నిరుద్యోగగిరిజనయువతియువకులు పై చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాల కోసంఎదురుచూడకుండా ఐటీడీఏ ప్రాంగణంలోని వై టి సి లో అందిస్తున్న వివిధ రకాల శిక్షణలను శ్రద్ధగా తీసుకొని ప్రభుత్వ మరియు ప్రైవేటురంగాలలోఉపాధిఅవకాశాలుక ల్పించుకోవాలనిఆయనఅన్నారు.ఈసారి బాగా గుర్తింపు పొందిన సంస్థలైన ఐటీ హెల్ప్ డెస్క్, అటెండెంట్ కోర్స్,జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్కోర్స్,ఎంబ్రాయిడరీ మిషన్ ఆపరేటర్ కోర్స్,డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్స్,టైలరింగ్ మిషన్ ఆపరేటర్ కోర్స్ గుర్తింపు పొందిన సంస్థలద్వారాశిక్షణలుఇప్పిస్తున్నందున యువతి యువకులు శ్రద్ధగా మూడు నెలల పాటు శిక్షణ తీసుకొని ఉపాధిఅవకాశాలుకల్పించుకోవాలని అన్నారు. సంబంధిత కంపెనీల శిక్షకులు యువతీ యువకులకు పూర్తిస్థాయిలోనైపుణ్యాలుపెంచుకునేలాశి క్షణలుఅందించాలనిఅన్నారు. శిక్షణపూర్తిచేసినయువతీయువకులకు తప్పనిసరిగా ఉపాధ్యాయ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, వై టి సి సెంటర్ ఇన్చార్జి శ్రీను,భవిత సేల్స్ సిబ్బంది సమ్మయ్య,మణిదీప్, దీనాకుమారి,అనురాధ,అభిరామ్ మరియుగిరిజనయువతియువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనబి ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం.వెంకట్రావు, సర్పంచ్ పూనెం.కృష్ణదొర,



అక్షర కలం / భద్రాచలం

భద్రాచలం మండలం,మార్కెట్ కమిటీ నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలోభాగంగారైతువారోత్సవంసందర్భంగాకార్యక్రమంలో పాల్గొన్న స్థానికఎమ్మెల్యేడా,,తెల్లం.వెంకట్రావు,భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం.కృష్ణదొర,భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం.సీతమ్మ,మాట్లాడుతూపంటలు సాగు చేయాలని రైతులకు అవగాహన చేశారు. రైతులకు ధన దిన అభివృద్ధి చెందాలని అధికారులతో సమన్వయంతో రైతులు ముందుకు వెళ్లి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు , ప్రజాప్రతినిధులు,యూత్ నాయకులు,తదితరులు పాల్గొనారు.

# ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి ఎర్రబెల్లితో కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తదితర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులు భరత్ కుమార్ గౌడ్-కీర్తనలను ఆశీర్వదించారు.వీరి పెళ్లి హన్మకొండ జిల్లా మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాలులో బుధవారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే రమేష్ తదితర ప్రముఖులు అక్షింతలు వేసి నూతన వధూవరులు భరత్ కుమార్ గౌడ్-కీర్తనలకు తమ ఆశీస్సులు అందజేశారు.

## హిందువుల ఐక్యతే దేశానికి సమాజానికి శ్రీరామ రక్ష.--- శివనాగస్వామి, స్వామి విజ్ఞానంద భారతి.

అక్షర కలం / ఇల్లందు.



ఇల్లందు జేకే బ్లాక్ డైమండ్ స్టేడియంలో మంగళవారం రాత్రి భారీ ఎత్తున ప్రముఖ స్వాముల ఆధ్యర్యంలో హిందూసమ్మేళనం ఉత్సవ సమితి అధ్యక్షులు పులిగళ్ల మాధవరావు ఆధ్యర్యంలో జరిగింది. ఈ హిందూ సమ్మేళనంలోఅఖిల భారత నామ్దారి, అఖండ మండలేశ్వర్ శ్రీ శివనాగస్వామీ, విజ్ఞానంద భారతి, వీరభద్రం గురూజీలు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని ప్రతిఒక్కరు కాపాడాలని అన్నారు. ప్రతి అమ్మ తన పిల్లలకు మన సంస్కృతి ధర్మం నేర్పాలని అప్పుడే ఈ దేశం సుభిక్షంగా ఉంటుందని హిందువుల ఐక్యత ఈ దేశానికి సమాజానికి శ్రీరామ రక్ష అని సందేశం ఇచ్చారు. హిందువులు దైవభక్తిని పెంపొందించుకుంటూ పరమత సామరస్యాన్ని కోరుకుంటూ పరమత దైవభక్తిని గౌరవిస్తారని వారు తెలిపారు. సనాత ధర్మాన్ని గౌరవించే హిందువులు భక్తులు, పుర ప్రముఖులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మంలో అభివృద్ధి దూకుడు... మంత్రి తుమ్మల దిశానిర్దేశంతో ప్రగతి పథం

20 ఎకరాల్లో వెంకటేశ్వర స్వామి ఆలయానికి మంత్రివర్గ ఆమోదం

డీఎఫ్టీతో ఇంటికే మినరల్ నీరు... దేశానికి ఆదర్శ ప్రాజెక్ట్

మూడున్నరేళ్లలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులు

డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ రంగాల్లో విస్తృత పనులు

పేదలకు గృహాలు, మౌలిక సదుపాయాల్లో పెరుగుదల

తుమ్మల దూరదృష్టి, పట్టుదలతో ఖమ్మం కొత్త దశలోకి

మేయర్ పునకొల్లు నీరజ,15 డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణసైదుబాబు..





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముందుచూపు, కార్యదక్షతతో అభివృద్ధి దూసుకెళ్తోందని నగర మేయర్ పునుకొల్లు నీరజ, 15వ డివిజన్ రావూరి కరుణా సైదుబాబు పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత మూడున్నర సంవత్సరాల్లో సుమారు రూ.100 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నగర అవసరాలను ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించడమే విజయానికి కారణమని చెప్పారు. ప్రతి వర్గానికి ప్రయోజనం చేకూరేలా పనులు అమలు చేస్తున్నారని వివరించారు. మౌలిక సదుపాయాల విస్తరణలో మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి పెట్టారని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను క్రమం తప్పకుండా సమీక్షిస్తూ వేగవంతం చేస్తున్నారని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడుతున్నాయని చెప్పారు. తుమ్మల పట్టుదల వల్లే ఈ మార్పు సాధ్యమైందని స్పష్టం చేశారు.

### టీటీడీ దేవాలయం... ఖమ్మానికి ప్రతిష్ఠాత్మక గుర్తింపు

ఖమ్మం నగరంలో టీటీడీ ఆధ్వర్యంలో 20 ఎకరాల్లో వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని రావూరి కరుణా సైదుబాబు తెలిపారు. ఈ ఆలయం నగరానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారీ స్థాయిలో భక్తులను ఆకర్షించే ఆధ్యాత్మిక కేంద్రంగా ఇది అభివృద్ధి చెందనుందని చెప్పారు. ఆలయ నిర్మాణంతో పర్యాటక రంగానికి ఊతం లభిస్తుందని వివరించారు. స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఇది దోహదపడనుందని అన్నారు. టీటీడీ ప్రమాణాలతో నిర్మాణం జరగనుందని తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ కోసం మంత్రి తుమ్మల ప్రత్యేకంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన ముందుచూపు వల్లే ఖమ్మానికి ఈ గౌరవం దక్కిందని తెలిపారు. అదేవిధంగా టిటిడి బోర్డులో ఈరోజు ఆమోదం తెలిపినందుకుగాను టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు గారికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ

### డీఎఫ్టీ ప్రాజెక్ట్... ఇంటికే మినరల్ నీరు

దేశంలోనే తొలిసారిగా డీఎఫ్టీ (డ్రింక్ ఫ్రమ్ టాప్) ప్రాజెక్ట్ ఖమ్మంలో ప్రారంభం కానుందని మేయర్ రావూరి కరుణా సైదుబాబు వెల్లడించారు. ఈ పథకం ద్వారా ట్యాప్ తిప్పగానే నేరుగా మినరల్ నీరు అందనుందని తెలిపారు. మొదటగా 15వ డివిజన్ పరిధిలో ఈ ప్రాజెక్ట్ అమలు చేయనున్నట్లు చెప్పారు. అమృత్ పథకం, మునిసిపల్ నిధులతో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వేలాది కుటుంబాలకు శుద్ధి చేసిన తాగునీరు అందనుందని వివరించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇది కీలక అడుగని అన్నారు. ఆధునిక సాంకేతికతతో నీటి శుద్ధి వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. దేశానికి ఆదర్శంగా నిలిచే ప్రాజెక్ట్గా ఇది మారనుందని చెప్పారు. ఈ ప్రణాళిక కూడా మంత్రి తుమ్మల దూరదృష్టి ఫలితమేనని స్పష్టం చేశారు.

### రూ.100 కోట్లతో మౌలిక సదుపాయాల విస్తరణ

నగరంలో రూ.100 కోట్లకు పైగా నిధులతో డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ రంగాల్లో పనులు కొనసాగుతున్నాయని రావూరి కరుణా సైదుబాబు తెలిపారు. కొత్తగూడెం స్కూల్ నుంచి ఎస్సీ కాలనీ వరకు రూ.50 లక్షలతో డ్రైన్ నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. పశువుల ఆసుపత్రి నుంచి బస్తీ దవాఖానా వరకు డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని వివరించారు. పలు ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతోందన్నారు. పీబీ నగర్లో విద్యుత్ సౌకర్యం కల్పించారని తెలిపారు. 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం కూడా చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ విగ్రహం నుంచి ఎన్ఎస్పీ కాల్వ వరకు సీసీ డ్రైన్ ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. నగర మౌలిక వసతులు బలోపేతం అవుతున్నాయని వివరించారు. ఈ పనులన్నీ మంత్రి తుమ్మల పర్యవేక్షణలోనే జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

పేదలకు గృహాలు... సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు

పేదల కోసం రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి త్వరలో పంపిణీ చేయనున్నట్లు మేయర్ రావూరి కరుణా సైదుబాబు తెలిపారు. ఎస్సీ కాలనీలలో సీసీ రోడ్లు, యూజీడీ పనులు చేపట్టినట్లు చెప్పారు. గాంధీ బొమ్మ సెంటర్ నుంచి వైకుంఠ ధామం వరకు సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం జరుగుతోందన్నారు. స్కూల్ భవనాలు నిర్మాణంతో విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పుట్టకోట ప్రాంతంలో ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. పుట్టకోట నుంచి అల్లిపురం వరకు బీటీ రోడ్లు నిర్మాణం కొనసాగుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర అభివృద్ధి జరుగుతోందని వివరించారు. ఈ మార్పుకు మంత్రి తుమ్మల పట్టుదలే కారణమని తెలిపారు.

### తుమ్మల ముందుచూపుతో ఖమ్మం కొత్త దశలోకి

ఖమ్మం నగర అభివృద్ధిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషిస్తున్నారని రావూరి కరుణా సైదుబాబు పేర్కొన్నారు. ముందుచూపుతో ప్రణాళికలు రూపొందించడం ఆయన ప్రత్యేకతగా తెలిపారు. ప్రతి పనిని సమయానికి పూర్తి చేయడంలో కార్యదక్షత చూపుతున్నారని చెప్పారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించే నాయకుడిగా ఆయన నిలిచారని వివరించారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటిస్తున్నారని పేర్కొన్నారు. ఖమ్మాన్ని దేశానికి ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. టీటీడీ దేవాలయం, డీఎఫ్టీ వంటి ప్రాజెక్టులు ఆయన దూరదృష్టికి నిదర్శనమని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అభివృద్ధి కొనసాగుతోందన్నారు. తుమ్మల నాయకత్వంలో ఖమ్మం కొత్త శకానికి నాంది పలుకుతోందని స్పష్టం చేశారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతను నివారించాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా,

అక్షర కలం / ఇల్లెందు




రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు పట్టణంలో బుధవారం నాడు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటర్ లొ నిరసన ధర్నా నిర్వహించారు.

సిపిఐ పార్టీ ఇల్లందు మండల ,పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్ లొ ధర్నా నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ కొరతతో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఒకవైపు డీజిల్ లేక రైతాంగం ట్రాక్టర్లు నడపలేక పంటలకు ఇబ్బందులు జరుగుతున్నాయని, రవాణా వ్యవస్థ పూర్తిగా కుంటుపడి పోతా ఉందని లారీలకి ఇబ్బందికరంగా మారిందని, ప్రతి ఒక్క కుటుంబం వీటి మూలంగా ఏదో ఒక రూపాన సమస్యలు ఎదుర్కొంటున్నారని, మధ్య, పేద తరగతి కుటుంబాల వారు గ్యాస్ కొరతతో ఇబ్బందులు పడుతుంటే కొంతమంది దళారులు మార్కెట్లో వీటిని సొమ్ము చేసుకుంటున్నారని వారు ఆరోపించారు. సామాన్యుడు పెట్రోల్ కొనుక్కుందాం అంటే కనీసం గంటల తరబడి పెట్రోల్ బంకుమందు నిరీక్షణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వీటన్నింటిని పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని, అధికారులు మాత్రం గ్యాస్ , పెట్రోల్, డిజిల్ కొరత లేదని చెప్తూ చెబుతున్నారని, ఆచరణలో వాటిని నివారించే చర్యలు ఏమాత్రం చేపట్టడం లేదని వారు ఆరోపించారు. మొన్నటి వరకు యుద్ధం పేరుతో గ్యాస్ దొరకడం లేదని కుంటి సాకులు చెప్పారని, నేడు ఏమైందని ఉన్నటువంటి వాటిని బ్లాక్ మార్కెట్లలో అధిక రేట్లు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు తప్ప సామాన్యుడు బాధలు కష్టాలు తీర్చే పరిస్థితిలో ప్రభుత్వాలు లేవని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు వీటిపై దృష్టి సారించి పెట్రోల్ డీజిల్ గ్యాస్ కొరత నివారించి అందరికీ అందుబాటులో తెచ్చే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ మండల కార్యదర్శులు బాస శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ,ఏ ఐ టి యు సి బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, ఏఐటియుసి జిల్లా సమితి సబ్యులు గుగలోత్ కృష్ణ, విజయలక్ష్మి నగర్ ఉప సర్పంచ్ షెక్ ఖాసిం, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్ ,మంచాల వేంకటేశ్వర్లు, దాట్ల వేంకటేశ్వర్లు, బైరబొయిన హదానందం, గాంధీ, ఉడుత ఐలయ్య, రామకృష్ణ, షెక్ వలి, మామిడి రవి, లక్ష్మణ్, సనప వేంకన్న, ఆలేం సాదనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండల అధికారులతో ప్రజా ప్రతినిధులతొ అభివృద్ధి జరుగుతున్న తీరు తెన్నుల విషయమై సమావేశంలో మాట్లాడిన మండల అధికారి కె.ధన్సింగ్.

అక్షర కలం / ఇల్లందు.

మండల అభివృద్ధి అధికారి కే.ధన్ సింగ్, మండల వివిధ విభాగాల అధికారులతో సర్పంచ్ లతో ప్రజా ప్రతినిధులతో బుధవారం సమావేశాన్ని ఏర్పరిచారు. ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని, ఉపాధి కూలీలకు పనులను గుర్తించి వారికి పని కల్పించాలని, తాగునీటి సమస్య ఎక్కడ ఎక్కడ ఉందో గుర్తించి నివారించేందుకు కృషి చేయాలని, మండలంలో ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయించే బాధ్యతను తీసుకోవాలని, గృహ నిర్మాణ కార్మికులకు అందుతున్న పథకాల విషయమై చర్చించారు. లబ్ధిదారులకు సరైన రీతిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయా లేదా తెలుసుకోవాలని మండలంలోని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎంపీడీవో కే దన్ సింగ్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ స్పెషల్ ఆఫీసర్డ వెటర్నరీ ఏడి డాక్టర్ కే. విజయ మేడం, సర్పంచులు, ఏఈ, ఏపీవో ఎంపీఓ, ఏఈ హౌసింగ్, వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలలో పరిపాలనా భవన నిర్మాణం

టీటీడీ ఆస్థాన విద్వాంసురాలిగా శోభరాజ్

టిటిడి పాలకమండలి కీలక నిర్ణయాలు

తిరుమల, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి తాజాగా కీలక నిర్ణయాలు తీసుకుంది. భక్తుల సౌకర్యాలు, ఆలయాల అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం లక్ష్యంగా పలు అంశాలపై ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు తిరుమలతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా ప్రభావం చూపనున్నాయి. తిరుమలలోని వరహస్వామి గెస్ట్ హౌస్-1 అభివృద్ధి పనుల కోసం రూ.3.6 కోట్ల నిధులు కేటాయించారు. అలాగే తిరుమలలో పరిపాలన భవనం నిర్మాణానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అలిపిరి వద్ద బస్సుల తనిఖీ కోసం రూ.4.5 కోట్లతో షెడ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాంస్కృతిక రంగంలో భాగంగా ప్రముఖ కళాకారిణి శోభరాజ్ను టీటీడీ ఆస్థాన విద్వాంసురాలిగా నియమించారు. ఇక సత్యసాయి జిల్లా లేపాక్షిలో కళ్యాణ మండపం నిర్మాణానికి కూడా ఆమోదం లభించింది. టీటీడీ ఉద్యోగుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు దర్శనం, లడ్డు కార్డులు జారీ చేయాలని నిర్ణయించారు. అలాగే ఉద్యోగుల హెల్త్ స్కీం రీయింబర్స్మెంట్ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారు. ఉద్యోగుల ఇంటి స్థలాల అభివృద్ధి పనులపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. ఆలయాలకు ధూప, దీప, నైవేద్యం కోసం ఇచ్చే నిధులను రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు పెంచుతూ టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. భక్తుల ఆధ్యాత్మిక అనుభూతిని పెంచేందుకు తిరుమలలో 51 ప్రాంతాలకు ఆధ్యాత్మిక పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇక వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని మే 1 నుంచి జూలై 15 వరకు సిఫార్సు లేఖలను స్వీకరించకూడదని టీటీడీ నిర్ణయించింది. అదనంగా ఖమ్మంలో 20 ఎకరాల్లో టీటీడీ ఆలయ నిర్మాణానికి ఆమోదం తెలిపింది.

# సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన టి.ఎల్. సంగీత

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..



సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా టి.ఎల్. సంగీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం రెవెన్యూ శాఖ అధికారులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులతో ఆమె సన్నిహితంగా పరిచయం చేసుకున్నారు.అడిషనల్ కలెక్టర్‌గా జిల్లా అభివృద్ధి, రెవెన్యూ పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని టి.ఎల్. సంగీత తెలిపారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాతిప్రాదికన సంగారెడ్డి జిల్లా లో గల తారా డిగ్రీ కాలేజ్ లో మెగా జాబ్ మేళా.....

- మెదక్ జిల్లాలో గల గ్రామాలలో ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.....
- జాబ్ మేళా పోస్టర్ను ఆవిష్కరించిన మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....




మెదక్ /కొల్చారం మే 06(అక్షర కలం):-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో తేదీ 08-05-2026 రోజున ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాతిప్రాదికన సంగారెడ్డి జిల్లా లో గల తారా డిగ్రీ కాలేజ్ లో మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుంది. దీనికి సంబంధించిన పోస్టర్ను కలెక్టర్ ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గల ఎంపిడిఓ లు పంచాయత్ సెక్రటరీల ద్వారా గ్రామాలలో చాటింపు చేయించాలని, మెదక్ జిల్లాలో గల గ్రామాలలో ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనికోరారు.సతగ్ .తెలంగాణ .గవర్నమెంట్ .ఇన్ ప్రజాపాలన 3 వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకొని 08-05-2026 రోజున సంగారెడ్డి జిల్లా లో గల తారా డిగ్రీ కాలేజ్ లో జరిగే మెగా జాబ్ మేళాలో పాల్గొనాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ ఎల్లయ్య , సీఈఓ , జిల్లా పరిషత్, యాదయ్య గారు, జిల్లా పంచాయత్ అధికారి, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రమేష్ గంగాల , ఉపాధి కల్పన అధికారి రామరాజు , పరిశ్రమల శాఖ అధికారి ప్రకాశరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, ఎంపిడిఓ లు, పాల్గొన్నారు.

# వసంతోత్సవంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

మంగపేట , మే 06 ( అక్షర కలం )



: రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలంలోని శ్రీ హేమాచల (మల్లూరు) లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలు వసంతోత్సవం కార్యక్రమంతో బుధవారం ముగిశాయి. లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన బుధవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు, శ్రీ హేమాచల ( మల్లూరు ) లక్ష్మీ నృసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల నిర్వాహక పూజారులు అమరవాది మురళీ కృష్ణమాచార్యులు, వారి బృందం, శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మ, అర్చకులు కారంపూడి పవనకుమారాచార్యులు, యేదునూతల ఈశ్వర చందు శర్మ, ముక్కామల వేంకట నారాయణ శర్మ ( బాబీ ), అనిపెద్ది రాజీవాచార్యులు తదితరుల ఆధ్వర్యంలో బుధవారం ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు, హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వసంతోత్సవం సందర్భంగా ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి, శ్రీలక్ష్మీ నృసింహ స్వామి వారి ఉత్సవ విగ్రహాలను నూతన వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గజ వాహనంపై ( గజవాహన సేవ ) స్వామి వారి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఉంచి ఆలయ తిరు వీధులలో (ఆలయ సమీప ప్రాంతాలలో) దైత అమ్మ వారి (వన దేవత) విగ్రహం వరకు ఊరేగించి వసంతాన్ని(రంగు నీళ్ళను) ఆలయ అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది, భక్తులు ఒకరిపై ఒకరు చల్లుకుంటూ వసంతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి ఎం.వీరాస్వామి, దేవాదాయ శాఖ పరిశీలకులు, కురవి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రావణపు సత్యనారాయణ, ఉత్సవ కమిటీ చైర్మన్ యర్రంగారి సురేష్, ఉత్సవ కమిటీ సభ్యురాలు పాయం అనిత , ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా బుడగం.శ్రీనివాస్,

అక్షర కలం / భద్రాచలం



ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పద్దెనిమిది కార్పొరేషన్ చైర్మన్ లను, పదకొండు వైస్ కార్పొరేషన్ చైర్మన్ లను నియమిస్తూ జీవోను విడుదల చేయడం జరిగింది.పెరికకార్పొరేషన్ వైస్ చైర్మన్ గా భద్రాచలం పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీనాయకులు,టిపిసిసి సభ్యులు బుడగం.శ్రీనివాస్,నియమించడం జరిగింది.నలభై ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా, కాలంలో కాంగ్రెస్ పార్టీ జెండాను అంటిపెట్టుకొని ఉంటూ,అండగా ఉంటూ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచిన బుడగం.శ్రీనివాస్, ని పెరిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా నియమించడం పట్ల భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సరేళ్ళ.నరేష్,బ్లక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు.నాగ సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల.కోటేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల.రవికుమార్,మూడో వ వార్డు మెంబర్ బొంత.రమణ,పదో వ వార్డ్ మెంబర్ నిట్టా.రాజు, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరేళ్ళ.వెంకటేష్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి.ప్రదీప్,ఎన్ టి యు సి నాయకులు రాగం.సుధాకర్,ఆర్జి సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు కొత్త.శ్రీనివాస్,ఓబీసీ సెల్ అధ్యక్షులు సూరంపూడి.రాంప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ చింతరేల సుధీర్ కుమార్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ చింతిరేల.అరుణ్ రాజ్,భద్రాచలం కనకదుర్గ అమ్మవారి గుడి చైర్మన్ మాగాపు.రాజు,పట్టణ ప్రముఖులు, వివిధ వ్యాపార సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# బాలల హక్కులను కాలరాస్తే ఉపేక్షించం....

- రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి......

మెదక్ /కొల్చారం మే06(అక్షర కలం):-






బుధవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మెదక్ ,సిద్దిపేట,సంగారెడ్డి జిల్లాలో బాలకార్మిక వ్యవస్త, బాల్య వివాహాలు,డ్రగ్స్ నియంత్రణ,కిశోర బాలికల ఆరోగ్య అవగాహన ,విద్య




అవగాహన, పాఠశాలల్లో డ్రాప్ ఔట్ తగ్గించడం, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు, హాస్టల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనలు, సాధారణ ప్రసవాలు, పోక్సో కేసుల నమోదు వివరాలు, అతి ప్రమాద మైనర్ డ్రైవింగ్ అనే అంశాలపై ఉమ్మడి జిల్లా అధికారులనుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ బాలలు సురక్షితంగా, ఆరోగ్యంగా, గౌరవప్రదంగా ఎదగడానికి అవసరమైన అన్ని హక్కులను కాపాడటం ప్రభుత్వంతో పాటు సమాజం మొత్తం బాధ్యత అని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్పర్సన్ స్పష్టం చేశారు. బాలల హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరిగినా, ఎలాంటి ఒత్తిడులు ఉన్నా కూడా కమిటీ కఠిన చర్యలు తీసుకుంటుందని ఆమె గట్టిగా హెచ్చరించారు.చిన్నారులు మన సమాజానికి భవిష్యత్తు బలమైన స్థంభాలు. వారి శారీరక, మానసిక, భావోద్వేగ వికాసానికి అనుకూల వాతావరణం కల్పించడం అత్యవసరం. అయితే ఇటీవల కొంతమంది బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తూ బాలలపై దౌర్జన్యాలు, బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, విద్యా హక్కుల నిర్లక్ష్యం వంటి ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళనకరం అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లాలో బాలల రక్షణ యంత్రాంగాన్ని మరింత సమర్థవంతంగా పనిచేసేలా సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. పాఠశాలలు, హాస్టళ్లు, బాలల సంరక్షణ గృహాలు, అనాథాశ్రమాలు వంటి ప్రదేశాల్లో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహిస్తూ, చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నామనివెల్లడించారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతీ ఒక్కరూ బాలల హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు వందనా గౌడ్, చందన, సరిత, అపర్ణ, అగర్వాల్, వచన్ కుమార్ సిద్దిపేట డిఆర్ఓ నాగరాజమ్మ , మెదక్ అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ సిద్దిపేట అడిషనల్ ఎస్పీ ఉమ్మడి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతులు బ్యాంకు ద్వారా వచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోవాలి......- వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి.....







మెదక్/ కొల్చారం మే 06(అక్షర కలం):-

రైతులు బ్యాంకుల ద్వారా, సహకార సంఘాల ద్వారా అందించే రుణాలను, సేవలను సద్వినియోగ పరుచుకోవాలనివ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి తెలిపారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాలు లో భాగంగా మూడవ రోజు 06-05-2026 బుధవారం నాడు నర్సాపూర్‌లోని మార్కెట్ యార్డులో బ్యాంకు ద్వారా దీర్ఘకాలిక,స్వల్పకాలిక రుణాలు, సహకార సంఘాలు ఎఫ్. పీ. ఓ ల ద్వారా రైతులకు సేవలు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి అదనపు కలెక్టర్ మెంచు నాగేష్ విచ్చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గోపి మాట్లాడుతూ రైతులు బ్యాంకుల ద్వారా, సహకార సంఘాల ద్వారా అందించే రుణాలను, సేవలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. గత దశాబ్ద కాలం నుండి పోల్చుకుంటే ఇప్పుడు తెలంగాణలో వరి సాగు మరియు యూరియా వాడకం అనేది రెట్టింపు అయిందని తెలపడం జరిగింది. కావున రైతులు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకొని సిఫారసు చేయబడిన ఎరువులను మోతాదులో మాత్రమే వాడవలసిందిగా కోరారు. రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మరియు వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంట మార్పిడి పనిచేసుకొని తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడిలొచ్చే పంటలను సాగు చేయాలని కోరారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందేందుకు సహకార సంఘాల కృషి ఎంతో ఉందని, రైతుల సంక్షేమానికి రుణాలు ఇవ్వడం, సబ్సిడీకి విత్తనాలు, ఎరువులు అందజేయడం జరుగుతుందన్నారు.భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని నేలను కాపాడుకోవాలంటే ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లా పిఎండిడీకేవై కు ఎంపికవడంతో రైతులు వ్యవసాయం, అనుబంధ రంగాల్లో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించే అవకాశం ఉందన్నారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ జిల్లా కోపరేటివ్ ఆఫీసర్, లీడ్ బ్యాంకు మేనేజర్, మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ , పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ గారు, ధర్మారెడ్డి ,వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘాల అధికారులు, వివిధ బ్యాంక్ మేనేజర్లు, వివిధ గ్రామాల్లో సర్పంచ్లు, ఉప సర్పంచ్లు,రైతు రక్షణ సమితి అధ్యక్షుడు మిరియాల చంద్రశేఖర్ రైతులు పాల్గొన్నారు.

# బంగారు దుకాణాలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అవసరం

మహబూబ్‌నగర్, మే 6 (అక్షర కలం ) :






సైబర్ మోసాలపై అప్రమత్తం కావాలి

పట్టణంలోని బంగారు దుకాణాలు, స్వర్ణకారుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్‌లోని విరాట్ విశ్వకర్మ సహకార సంఘం కార్యాలయంలో బులియన్ మార్కెట్, స్వర్ణకారులు సంఘం సభ్యులతో కలిసి బంగారు దుకాణాల యజమానులు, స్వర్ణకారులకు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బంగారు దుకాణాలు నేరగాళ్ల లక్ష్యంగా మారే అవకాశం ఎక్కువగా ఉండటంతో ప్రతి షాప్‌లో అత్యాధునిక భద్రతా ఏర్పాట్లు తప్పనిసరి చేయాలని సూచించారు. నాణ్యమైన సీసీ కెమెరాలు, నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటల పర్యవేక్షణ ఉండేలా చూడాలని తెలిపారు. కెమెరాల ఫుటేజ్‌ను నిర్దిష్ట కాలం పాటు భద్రపరచడం, ప్రవేశ-నిష్క్రమణ ద్వారాలు స్పష్టంగా కవరయ్యేలా అమరికలు చేయడం కీలకమని పేర్కొన్నారు.

అలారం సిస్టమ్స్, బలమైన లాకర్లు, యాక్సెస్ కంట్రోల్, మొబైల్ అలర్ట్ సిస్టమ్స్ వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని హెచ్చరించారు. బంగారు దుకాణాలు ఉన్న ప్రాంతాల్లో గస్తీని మరింత బలోపేతం చేయాలని, మొబైల్ పార్టీల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ మోసాలు, ఫేక్ కాల్స్, మెసేజెస్ ద్వారా డబ్బులు దోచుకునే ఘటనలు పెరుగుతున్నాయని ఎస్పీ హెచ్చరించారు. తెలియని లింకులు క్లిక్ చేయకుండా, అనుమానాస్పద కాల్స్‌కు స్పందించకుండా, వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు.

### రోడ్డు భద్రతపై దృష్టి అవసరం

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ప్రతి పౌరుడు తన భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. “ప్రజా భద్రతే మా ధ్యేయం” అనే నినాదంతో ప్రజలు పోలీసులతో సమన్వయం కలిగి పనిచేయాలని ఎస్పీ కోరారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్, బులియన్ మార్కెట్ అధ్యక్షుడు, స్వర్ణకారులు సంఘం ప్రతినిధులు, బంగారు దుకాణాల యజమానులు, స్వర్ణకారులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ఆందోళన

## సిద్దిపేట టు హనుమకొండ రహదారిపై పై బైఠాయించిన రైతులు

## పెద్ద ఎత్తున నిలిచిపోయిన వాహనాలు




**అక్షర కలం సిద్దిపేట మే06:**

నంగునూరు మండల పరిధిలోని తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన రైతులు ప్రభుత్వం వెంటనే ధాన్యం సేకరణలో జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని, తాలు పేరుతో రైతులను వేధిస్తున్న మిల్లర్లను పై చర్యలు తీసుకోవాలని బుధవారం రోజు సిద్దిపేట నుండి హనుమకొండ వెళ్లే జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలుపుతూ ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న రాజగోపాల్పేట ఎస్సై వివేక్ ,పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి సంబంధిత అధికారులతో మాట్లాడించి రైతులను ఆందోళన విరమింప చేశారు. అనంతరం ఈ నిరసన కార్యక్రమంలో రైతులు మాట్లాడుతూ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించి 15 రోజులు కావస్తుంది. ఇప్పటివరకు రెండు లారీలు ధాన్యాన్ని క్లీన్ చేసి వ్యవసాయ అధికారి సెలెక్ట్ చేసి ధాన్యం సేకరించి మిల్లుకు పంపగా తాలు పేరుతో గత మూడు రోజులుగా ధాన్యం దిగుమతి చేసుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తా ఉన్నారు. గ్రామంలో మూడు రోజులుగా ధాన్యం కొనుగోలు నిలిపేశారు. ధాన్యాన్ని బి గ్రేడ్ లో సెలెక్ట్ చేసినప్పటికీ మిల్లర్లు ఇబ్బందులకు చేయడం చాలా బాధాకరమని , నిన్నటి రోజున రాత్రి కురిసిన వర్షానికి రైతులు చాలా అవస్థలు పడతా ఉన్నామని అన్నారు. ఈధర్నా కార్యక్రమంలో రైతులు , తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాల ద్వారా వరిధాన్యం కొనుగోలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 06:**





రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల, ఇందారం, షెట్ పల్లి, నర్సింగాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో తడిసిన ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి రైస్ మిల్లులకు తరలించాలని, రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బడుగు బలహీనుల అశాజ్యోతి ఎస్. రాజేందర్ రెడ్డి పుట్టినరోజు:

## – మరికల్‌లో ఘన వేడుకలు



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 06)**

నారాయణపేట, మే 6: తెలంగాణ రాజకీయాల్లో బడుగు బలహీన వర్గాలకు అశాజ్యోతిగా, జనహృదయల్ని ఆకర్షించిన నేతగా పేరుపొందిన నారాయణపేట ముద్దుబిడ్డ మాజీ శాసనసభ్యులు ఎస్. రాజేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మరికల్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మరికల్ తెలంగాణ కూడలిలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. కేక్ కటింగ్‌తో పాటు ప్రత్యేక ప్రార్థనలు, కార్యకర్తలతో సమ్మేలనం జరిగి, వాతావరణం ఉత్సవ సందడితో మారిపోయింది. ఈ అవకాశంగా మాజీ శాసనసభ్యుల వైనం, సామాజిక సేవలు, పార్టీలో అందించిన సేవలను కొనియాడిన నాయకులు, కార్యకర్తలు ఆయన మండలానికి చేసిన పనులను గుర్తు చేసుకున్నారు. “రాజేందర్ రెడ్డి మా మండలంలో ఆయన నాయకత్వం మాకు ఎల్లప్పుడూ ప్రేరణ” అని మండల అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులలో పేట మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సురేఖ హన్మి రెడ్డి, వైస్ ఎంపీపీ రవికుమార్, మండల కార్యదర్శి కృష్ణారెడ్డి, మాజీ కో–ఆప్షన్ మెంబర్ మతిన్, సీనియర్ నాయకులు రామస్వామి, కొండారెడ్డి, పెంట మీది నర్సింహులు, రాజా రెడ్డి, వెంకటేష్ గౌడ్, రవి గౌడ్, వార్డు సభ్యులు ఎల్. శివకుమార్, గూప నరసింహులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువనాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమానికి మండల పార్టీ నాయకత్వం అందరికీ థాంక్స్ తెలిపింది.

# వేసవిలో చెరువుల్లో ఈత.. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండండి!

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే,06)**





వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లోని చెరువులు, కాలువల వద్ద చిన్న పిల్లలు ఈత కోసం వెళ్లే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, పిల్లలను ఒంటరిగా నీటి వనరుల వద్దకు పంపకుండా గట్టి పర్యవేక్షణ చేయాలని స్థానికులు, అధికారులు సూచిస్తున్నారు. పిల్లలు చెరువుల్లో ఈత కొట్టేటప్పుడు పెద్దవారి పర్యవేక్షణ తప్పనిసరి. మంచి ఈత తెలిసిన పెద్దవారు దగ్గరుండాలి. చిన్నారులు ఎప్పుడూ ఒంటరిగా చెరువులోకి వెళ్లకూడదు. నీటిలోకి దిగే ముందు లోతు, నేల పరిస్థితి తెలుసుకోవాలి. చెరువుల్లో ఒక్కసారిగా లోతు పెరిగే అవకాశం ఉంది. కింద మట్టి, గుంటలు, రాళ్లు ఉండే ప్రమాదం కూడా ఉంది.చిన్న పిల్లలకు జీవన రక్షణ బట్ట తప్పనిసరిగా వేయాలి. నీటిలో మెట్టలు లేకుండా ఈత కొట్టడం ప్రమాదకరం. నీటి ప్రవాహం, అలల విషయంలో జాగ్రత్త తీసుకోవాలి. కొన్నిసార్లు చెరువుల్లో కూడా నీటి ధారలు ఉండే అవకాశం ఉంటుంది. పిల్లలను లోపలికి ఎక్కువ దూరం వెళ్లనివ్వకూడదు. చెరువు నీటిలో క్రిములు, సూక్ష్మజీవులు ఉండే అవకాశం ఉంది. గాయాలు ఉన్నప్పుడు నీటిలోకి పంపకూడదు.దూకడం పూర్తిగా నివారించాలి. కింద ఏముందో తెలియక గాయాల ప్రమాదం ఎక్కువ. చెరువులోని నీటి మొక్కలు, గడ్డి కాళ్లకు చిక్కుకునే అవకాశం ఉంది. భయపడకుండా నెమ్మదిగా బయటకు రావాలి. చెరువు పరిసరాల్లో జారే ప్రదేశాలు, మట్టిబారిన చోట్ల పరుగు పెట్టకూడదు. వర్షాకాలంలో నీటి స్థాయి, ప్రవాహం మారిపోతాయి. మట్టిగా, మబ్బుగా ఉన్న నీటిలో ప్రమాదం మరింత ఎక్కువ.ఎక్కువసేపు నీటిలో ఉండనివ్వకూడదు. అలసట వచ్చిన వెంటనే బయటకు రావాలి. పిల్లల ఆనందం కంటే వారి ప్రాణ భద్రతే ముఖ్యమని, ప్రతి తల్లిదండ్రి ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం

## ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

**మందమర్రి, మే 06 అక్షర కలం:**

క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకా శారీరక దృఢత్వాన్ని తోడ్పడతాయని, ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారౌవుతారని సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. ఏరియా వర్క్స్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో 61వ క్రీడా వార్షికోత్సవ వేడుకలు పట్టణంలోని సిఈఆర్ క్లబ్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జిఎం, అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి సీఎండి డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు, కళాకారులు కోలిండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి, సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని తెలిపారు. సీనియర్ క్రీడాకారులు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం ఏరియా, కోలిండియా స్థాయిలో పథకాలు సాధించిన క్రీడాకారులను, కళాకారులను ఘనంగా సన్మానించి, బహుమతులు అందజేశారు. అదేవిధంగా డిపార్ట్మెంటల్ స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు సైతం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్, సీనియర్ పిఓ, అసోసియేషన్ క్రీడల గౌరవ కార్యదర్శి ఎం కార్తీక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో పి.రాజ్యలక్ష్మి దేవికి పీహెచ్.డీ.

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

జీవక్రియ రుగ్మతల నిర్వహణలో గట్ మైక్రోబయోటా యొక్క చికిత్సా సామర్థ్యంపై పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని పి.రాజ్యలక్ష్మి దేవిని డాక్టరేట్ వరించింది. ‘ఎలుకలలో స్థూలకాయం, మధుమేహ చికిత్స కోసం ప్రోబయోటిక్స్ తో కలిపి స్వల్ప–శృంఖల కొవ్వు ఆమ్లాలు (షార్ట్–చైన్ ఫ్యాటీ యాసిడ్స్ లేదా ఎస్సీఎఫ్ఏలు) పోషించే పాత్ర’ అనే శీర్షికతో ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అధ్యాపకుడు డాక్టర్ ఎం.విన్యాస్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఊబకాయం, టైప్ ×× మధుమేహాన్ని పరిష్కరించడంలో ఎస్సీఎఫ్ఏలు, ప్రోబయోటిక్స్ యొక్క ఆశాజనకమైన పాత్రను ఈ అధ్యయనం దృష్టి సారించినట్టు తెలియజేశారు. స్థిరపడిన ప్రయోగాత్మక నమూనాలను ఉపయోగించి, ఈ పరిశోధన శరీర బరువు, లిపిడ్ ప్రొఫైల్, ఇన్సులిన్ సెన్సిటివిటీ, గ్లైసెమిక్ నియంత్రణతో సహా కీలక జీవక్రియ పారామితులను మిశ్రమ చికిత్స గణనీయంగా మెరుగుపరిచిందని నిరూపించిందన్నారు. హిస్టోలాజికల్ పరిశోధనలు కాలేయం, ప్యాంక్రియాటిక్ కణజాలాలలో మెరుగుదలలను మరింతగా నిర్ధారించాయని తెలిపారు.ముఖ్యంగా, అధ్యయనం చేసిన ఎస్సీఎఫ్ఏలో ఒకటైన బ్యూటిరేట్, అత్యుత్తమ యాంటీడయాబెటిక్ కార్యాచరణను ప్రదర్శించిందన్నారు. మాలిక్యులర్ డాకింగ్ విశ్లేషణలో, ఇది లెప్టిన్, ఇన్సులిన్ రిసెప్టర్లు, న్యూరోపెప్టైడ్ వై రిసెప్టర్ల వంటి కీలక జీవక్రియ నియంత్రకాలతో బలంగా సంకర్షణ చెందుతుందని వెల్లడైనట్టు తెలియజేశారు. ఇది జీవక్రియ సంకేత మార్గాలలో దీని పాత్రను ప్రస్ఫుటీకరిస్తోందన్నారు. ఈ పరిశోధనల ప్రకారం, ఎస్సీఎఫ్ఏలు, ముఖ్యంగా ప్రోబయోటిక్స్ తో కలిపి వాడినప్పుడు, ఊబకాయం, ఇన్సులిన్ నిరోధకత, సంబంధిత జీవక్రియ రుగ్మతలను నివారించడానికి, నిర్వహించడానికి చికిత్సా ఏజెంట్లుగా గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని



సూచిస్తున్నట్టు వెల్లడించారు.డాక్టర్ రాజ్యలక్ష్మీ దేవి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సంగారెడ్డి, కంది మండలాల్లో పర్యటించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

సంగారెడ్డి, కంది మండలాల్లో బుధవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పర్యటించారు. సంగారెడ్డి మండలం కుల్పగూరు గ్రామంలో పిఏసీఎస్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రైవేటు మిల్లర్ల వద్ద వడ్లు అమ్మ కూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం అమ్మాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లక్ష్మా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చిద్రుప్ప రఘు, బలరాం, బుచ్చిరాం లు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ కార్యకర్త కు చెందిన ఇందిరమ్మ గృహ ప్రవేశం లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి**



అనంతరం బేగంపేట గ్రామం లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహ ప్రవేశం లో నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ కి చెందిన గ్రామ కార్యకర్త ఎల్లా గౌడ్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా గృహం నిర్మాణం పూర్తయింది. ఎల్లా గౌడ్ ఇంటి గృహ ప్రవేశానికి నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవడం విశేషం. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన మన అనే బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా ఎలాంటి వివక్ష లేకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు చిదృప్ప రఘు గౌడ్, మహేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

**.. ఫోం వాష్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన నిర్మలా జగ్గారెడ్డి**

... సంగారెడ్డి బై పాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫోం సర్వీసింగ్ సెంటర్ ను నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకుడు మాజీ కౌన్సిలర్ వెంకట్ రాజు, కౌన్సిలర్ నవాజ్ లు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955